శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

మా ఆత్మీయ సోదరులు నారా లోకేష్‌కు శుభాకాంక్షలు

నెల్లూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త-వైద్యం ఎన్టీఆర్ ఆశయాలు, చంద్రబాబు ఆలోచనలను పుణికిపుచ్చుకుని, కార్యకర్తలకు అడుగడుగునా అండగా నిలుస్తూ నాయకులకు తోడ్పాటు అందిస్తూ క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ బలమైన నిర్మాణమే లక్ష్యంగా సాగిపోతూ, భవిష్యత్తు నాయకుడుగా రూపుదిద్దుకున్న పసుపు దళపతి, యువగళం సారధి మా ఆత్మీయ సోదరులు నారా లోకేష్‌ని టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు బీద రవిచంద్ర శాసనమండలి సభ్యులు, నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు

మత్స్యకారుల సంక్షేమాన్ని విస్మరించిన కూటమి ప్రభుత్వం

- తాము అధికారంలోకి రాగానే సాగర్ డిఫెన్స్ కంపెనీ మరొక చోటకు తరలిస్తా
- కొరై కెనాల్ మరబోట్లు విడిపించిన వారిపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలం
- ప్రజా సంక్షేమంపై దృష్టి సాధించని చంద్రబాబు సర్కార్
- తాము అధికారంలోకి రాగానే పట్టపు కార్పొరేషన్ ఏర్పాటు - మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

బిట్రగుంట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కార్ పూర్తిగా విస్మరించిందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో బుధవారం ఆయన షిప్పింగ్ హార్బర్ ను సందర్శించి మత్స్యకారుల సమస్యలపై ముఖాముఖిగా మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమం కోసం వారు వలసలు వెళ్లకుండా నిరోధించేందుకు ఒకేసారి షిప్పింగ్ హార్బర్లు ఆరు ఫిష్ ల్యాండ్ సెంటర్లు 26 వేల కోట్ల రూపాయలు పెట్టుబడితో ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో భాగంగా జువ్వలదిన్నె షిప్పింగ్ హార్బర్ 70 ఎకరాల్లో 289 కోట్ల రూపాయలతో రెండు సంవత్సరాల కిందట 90% శాతం పైగా పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు.అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు పూర్తయిన జువ్వలదిన్నె షిప్పింగ్ హార్బర్ ను భారత ప్రధాని నరేంద్ర మోడీ జాతికి అంకితం ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు మత్స్యకారులకు స్వాధీనపర్చలేదన్నారు. దీంతో ఎన్నో ఆశలు పెట్టుకున్న మత్స్యకారులు వారి ఉపాధి పై ఆందోళన చెందుతున్న సమయంలో, షిప్పింగ్ హార్బర్ కు కేటాయించిన 70 ఎకరాల భూముల్లో29.5 ఎకరాలు సాగర్ డిఫెన్స్ ప్రైవేట్ కంపెనీకి దారాదత్తం చేయడం ఏమిటని ప్రశ్నించారు. తాము తిరిగి మూడు సంవత్సరాలలో మళ్లీ అధికారంలోకి వస్తామని అప్పుడు సాగర్ డిఫెన్స్ కంపెనీని మరోచోటకు తరలించి మత్స్యకారుల ఆస్తిని వారికే అప్పచెప్పుతామన్నారు. ఇదిలా ఉండగా ఇతర రాష్ట్రాలకు చెందిన మెరైన్ బోట్లు ఈ ప్రాంతంలో మత్స్య సంపదను దోచుకుంటుంటే మత్స్యకారులు ప్రాణాలు పణంగా పెట్టి 8 నెలల పాటు వాటిని కాపలా కాసారని అయితే రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మార్చి 12న సాగర్ డిఫెన్స్ కంపెనీకి శంకుస్థాపన కొచ్చి వెళ్లిన తర్వాత ఆయన అనుమతితో ఈ ప్రాంతానికి చెందిన బీదా సోదరులు మరో ఇద్దరు కలిసి ఆ నాలుగు బోట్లను విడిపించేసారన్నారు. ఇందుకు సంబంధించిన కాల్ డేటాను కూడా ఆయన మత్స్యకారుల సమావేశంలో విలేకరులకు చూపించారు.ఈ సంఘటనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి అసలైన బాధ్యులపై ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా కేవలం కంటి తుడుపు చర్యగా పోలీస్ అధికారులను బదిలీ చేశారని విమర్శించారు. సభ వేదిక నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్దేశించి జగన్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేస్తూ కళ్ళు మూసుకొని తెరుసుకునే లోగా మూడేళ్లు గడిచిపోతుందని మా ప్రభుత్వం వస్తుందని మీ బండారం అంతా బయట పెడతామని హెచ్చరించారు. చంద్రబాబు ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అని చెప్పి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత తాము అమలు చేసిన సంక్షేమ పథకాలు అన్నీ కూడా రద్దు చేశారన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా సంతృప్తికరంగా లేరని పంటల బీమా అమలు కావడం లేదని, రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని, మహిళలకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని, విద్యా దీవెన అందడం లేదని, ఫీజు రీయింబర్స్మెంట్ అమలు కావడం లేదని, పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ అంతక లక్షల రూపాయలు ప్రైవేట్ ఆస్పత్రికి అప్పులు చేసి ఖర్చు పెడుతున్నారని విమర్శించారు. ఇటువంటి ప్రభుత్వాన్ని దేవుడు త్వరగా ఇంటికి పంపేందుకు సిద్ధమయ్యారన్నారు. తాము అధికారంలోకి రాగానే పట్టపు కార్పొరేషన్ ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జువ్వలదిన్నె పర్యటనకు వచ్చిన జగన్ కు వైఎస్‌ఆర్సిపి రాష్ట్ర నాయకులతోపాటు మత్స్యకారులు ఘన స్వాగతం పలికారు.ఒక దశలో కాబోయే సీఎం జగన్ అంటూ నినాదాలు హోరు ఎత్తించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కావలి నియోజకవర్గం ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడి మత్స్యకారులు పడుతున్న ఇబ్బందుల్ని జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి, గురుమూర్తి, మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మేకపాటి విక్రమ్ రెడ్డి, మాజీ మంత్రులు అనిల్ కుమార్ యాదవ్, పిదిరి అప్పల రాజు, రాష్ట్ర, వివిధ జిల్లాల నేతలు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో 17న ఉద్యోగుల గ్రీవెన్స్ డే

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 17న ఉద్యోగుల గ్రీవెన్స్ డేను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ప్రతి నెలా మూడో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఈ నెల 17వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. **ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రత్యేక గ్రీవెన్స్** అలాగే అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూడా ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇందుకు సంబంధించి ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ముందస్తుగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు, సంఘాలకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యోగులకు కలెక్టర్ పిలుపునిచ్చారు.

టీడీపీ కార్యకర్తలు నా బలం..బలగం

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి - ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి అభినందనలు వెల్లువ
- భారీగా బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కార్యకర్తలు

నెల్లూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : తెలుగేదేశం పార్టీలో అత్యున్నత నిర్ణయాత్మక విభాగమైన పొలిట్ బ్యూరో సభ్యురాలు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నియామకం కావడంతో నెల్లూరు జిల్లాలో పండుగ వాతావరణం నెలకొంది. టీడీపీలో కీలక బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని అభినందించేందుకు కోవూరు నియోజకవర్గంతో పాటు నెల్లూరు జిల్లా నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా వీపీఆర్ కార్యాలయానికి తరలివచ్చారు. నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న వీపీఆర్ కార్యాలయం వీపీఆర్ జిందాబాద్, చంద్రబాబు లోకేష్‌ల నాయకత్వం వర్ధిల్లాలి అనే కార్యకర్తల నినాదాలతో మార్మోగింది. కార్యాలయ ప్రాంగణంలో భారీగా బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యకర్తల మధ్య ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కేక్ కట్ చేసి సంబరాల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ నేతలు ఆమెను గజమాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. పదవులు ఎన్ని వచ్చినా తన బలం, బలగం ఎప్పుడూ కార్యకర్తలు అన్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా టీడీపీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటానని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా నేతలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి అభినందనలు వర్షం కురిపించారు.

మరో ఆర్నెళ్లలో అందుబాటులోకి నేలటూరు ఫిషింగ్ జెట్టీ

- డీపీఆర్ ప్రకారం ప్రతి పని పూర్తి చేస్తాం - మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

ముత్తుకూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: నేలటూరు ఫిషింగ్ జెట్టీని మరో ఆర్నెళ్లలో అందు బాటులోకి తీసుకుని వస్తామని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ నేలటూరు ఫిషింగ్ జెట్టీ నిర్మాణ పనులు పూర్తి చేసి మళ్లీ ప్రారంభోత్సవానికి వస్తామన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నేలటూరు జెట్టీని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీ ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ జెడ్.శివప్రసాద్, ఏపీ కనీస వేతన సలహా మండలి చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, పోర్టు ప్రతినిధులు బుధవారం సందర్శించారు. 17 కోట్ల రూపాయలతో అదానీ కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో పనులు చేసిన విషయంతో పాటు పెండింగ్ పనులు అత్యంత త్వరగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మత్స్యకారులు రెండో జెట్టీని కోరుతున్న అంశాన్ని మంత్రి, మారిటైం బోర్డు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. నేలటూరు ఫిషింగ్ జెట్టీని పూర్తి చేయాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారన్నారు. మత్స్యకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆయన చాలా పట్టుదలతో ప్రయత్నిస్తున్నారని తెలిపారు. డీపీఆర్ ప్రకారం ప్రతి పని పూర్తి చేస్తామని, ఆర్నెళ్లలో మత్స్యకారులకు జెట్టీని అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. మత్స్యకారుల వినతి మేరకు రెండో జెట్టీ నిర్మాణంపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రెండో జెట్టీ నిర్మాణంపై సాధ్యాసాధ్యాలపై నివేదిక ఇవ్వాలని కూడా ఆదేశించామన్నారు. మత్స్యకారుల సూచనలన్నీ పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు.బీజేపీ జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు, మండల టిడిపి అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు ఈదూరు రామ్మోహన్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు రాగాల శివకృష్ణ, కృష్ణపట్నం దేవస్థానాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, మత్స్యకార నాయకులు, కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు.

నిరుపేదల ఆకలి తీర్చే అన్నపూర్ణ అన్నా క్యాంటీన్లు

- పేదలు ఆకలితో ఉండకూడదు అనేదే సీఎం లక్ష్యం - 62 అన్నా క్యాంటీన్ల ప్రారంభం
- రోజుకు 2.10 లక్షల మందికి భోజనాలు - ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

ముత్తుకూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త పేదలెవరూ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో రాష్ట్ర పభుత్వం అన్నా క్యాంటీన్లను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ముత్తుకూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అన్నా క్యాంటీన్‌ను రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి బి.సి జనార్థన్‌రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర, మారిటైం బోర్డు చైర్మన్ సత్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో భోజనం చేశారు. ఇంటిలో భోజనం చేసిన అనుభూతి కలుగుతోందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నగరాలు, పట్టణాల్లో పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు.. ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోనూ అందుబాటులోకి వచ్చాయన్నారు. ముత్తుకూరు ప్రాంతంలో కూలీ పనులు చేసుకునేవారు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి బతికేవారు అధికంగా ఉంటారని, అలాంటి వారికి క్యాంటీన్ చాలా ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 207 క్యాంటీన్లు ఉండగా, ఇప్పుడు 62 క్యాంటీన్లు సీఎం గారు ప్రారంభించారన్నారు. కొత్త వాటితో కలిపి వీటి సంఖ్య 269కి చేరిందని వివరించారు. వీటి ద్వారా రాష్ట్రంలో రోజుకు 2.20 లక్షల మంది భోజనాలు చేస్తున్నారని వివరించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం, అభివృద్ధిని ముందుకు తీసుకువెళుతున్నారని స్పష్టం చేశారు. అన్నా క్యాంటీన్లు సీఎం గారి గొప్ప ఆలోచనలకు నిదర్శనమని, కూటమి ప్రభుత్వం వచ్చాక రూ. 5లకే నాణ్యమైన ఆహారాన్ని అందిస్తోందన్నారు. శుచి, శుభ్రత గల ఆహారాన్ని సరఫరా చేస్తున్న అక్షయ పాత్ర ఫౌండేషన్, హరేకృష్ణ ఫౌండేషన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అన్నా క్యాంటీన్ల సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల టిడిపి అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు ఈదూరు రామ్మోహన్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు రాగాల శివకృష్ణ, కృష్ణపట్నం దేవస్థానాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి నారా లోకేష్



నెల్లూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్తవైద్యం నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సంధ్యారెడ్డి కుమారుడు సాయి ప్రజయ్‌సేవారెడ్డి, జహ్నవిల రిసెప్షన్‌కు మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయ ఆహ్వానం పలికారు. అనంతరం వేదికపై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు

- చంద్రబాబు నాయుడుతోనే అభివృద్ధి సాధ్యం - రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం

ముత్తుకూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు తీస్తోందని, అప్పుడూ, ఇప్పుడూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ముత్తుకూరు మండలం నేలటూరుపాళెంలో 30.59 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి మారుపేరు తెలుగుదేశం పార్టీ అన్నారు. 2014-19 మధ్య టీడీపీ పాలనలో గ్రామగ్రామాన అభివృద్ధి పనులు జాతరలా జరిగాయన్నారు. అయితే 2019-24 మధ్య వైసీపీ పాలనలో అభివృద్ధి పూర్తిగా స్తంభించిందన్నారు.2024లో కూటమి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు మళ్లీ మొదలయ్యాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అండదండలతో సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణంతో పాటు వివిధ రకాల అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో అభివృద్ధిని విస్మరించి దోపిడీపైనే దృష్టి పెట్టారని ధ్వజమెత్తారు.కాలుష్యంతో అల్లాడుతున్న నేలటూరు గ్రామాన్ని తరలించేందుకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే చర్యలు చేపట్టామన్నారు.ప్రధాన గ్రామం కోసం మాదరాజుగూడూరు వద్ద భూమి కేటాయించి ఇళ్ల నిర్మాణం కూడా ప్రారంభించామన్నారు. మత్స్యకారుల కోసం చేపట్టిన ఇళ్ల నిర్మాణం వావిలేటిపాడు వద్ద పునాదుల స్థాయిలోనే నిలిచిపోయిందని గుర్తు చేశారు.ఎస్సీ కాలనీ వాసుల కోసం భూసేకరణ జరగాల్సివుందన్నారు. 2019కి ముందు కొన్ని ప్రాంతాలను పరిశీలించామని, ఎన్నికల కోడ్‌తో ఆ ప్రక్రియ ఆగిపోయిందన్నారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో నేలటూరు వాసులపై కక్షకట్టినట్టుగా ఇళ్ల నిర్మాణాన్ని అర్ధాంతరంగా ఆపేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మొదట మాదరాజుగూడూరు వద్ద పనులను పూర్తి చేయిస్తున్నామన్నారు. ఆర్‌అండ్ ఆర్ కాలనీల నిర్మాణం పూర్తి చేయడానికి ఏపీ జెన్ కో తో పాటు సెయిల్ కంపెనీ నిధులు ఇవ్వాల్సి వుందన్నారు. ఒప్పందం ప్రకారం నిధులు కేటాయిస్తే ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణం త్వరితగతిన పూర్తవుతుందని తెలియజేశారు. గ్రామం తరలింపు పేరుతో నేలటూరులో అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని, నేలటూరు తరలింపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. అలాగే ఫిషింగ్ జెట్టీ నిర్మాణంతో పాటు ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణ బాధ్యత తనదే అని స్పష్టం చేశారు. కాగా నేలటూరు వాసులు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీ ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ జెడ్.శివప్రసాద్, ఏపీ కనీస వేతన సలహా మండలి చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు తదితరులకు ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు ఈదూరు రామ్మోహన్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు రాగాల శివకృష్ణ, కృష్ణపట్నం దేవస్థానాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

క్షరాష్ట్రస్థాయిలో ప్రథమర్యాంకులు కైవశం

నెల్లూరు,ఏప్రిల్15 ప్రభాతవార్త విద్య రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో నగరంలోని స్థానిక నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు అన్నీ విభాగల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకులు కైవశం చేసుకుని ప్రతిభ కనపరిచారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి ఫలితాల్లో మన్నే సహస్ర దీక్షిత రెడ్డి, పెంచల అజ్వీత, మనోజ్ఞ , మోదూరు ముని సుశాంక్, గండవరపు పూర్విక్షాయ, వై.మోక్షితలక్ష్మీ, జి.వైష్ణవి, స్వాతికొరెడ్డిలు 467 మార్కులతో ప్రథమ ర్యాంకులు కైవశం చేసుకున్నారు. బైపిసి విభాగంలో ఎస్.డి నిశాంత్, వి.లక్ష్మీప్రణీత, ఎస్.జవేరిలాస్య, కే.మసుధహర్షినిలు 451 మార్కులు సాధించారు. అలాగే సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో దివ్యముత్యాల992, కే.కావ్యహరి991, జి.నాగహేమంత్,నాగలక్ష్మీ సువిధలు 991 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో పులిచెర్ల హర్షిని 989, సయద్ కహిషా తభసుం 989 మార్కులు సాధించారు.ఈ సందర్భంగా బుధవారం స్థానిక కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరికి నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పుష్పగుచ్చాలు అందిందచి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతిఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించటం గర్వకారణమన్నారు. నూతన సిలబస్, అత్యాధునిక సాంకేతిక తో విద్యాబోధనలో ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో వీరు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్స్, డీన్స్, ఏజీఎంలు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో డాక్టర్ కిషోర్‌రత్నం విద్యార్థుల విజయధుందుభి

నెల్లూరు,ఏప్రిల్ 15, ప్రభాతవార్త విద్య బుధవారం విడుదలైన ఇంటర్ ప్రథమ, ద్వితీయసంవత్సరం విద్యార్థుల పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో నగరంలోని స్థానిక డాక్టర్ కిషోర్‌రత్నం జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి విజయధుందుభి మోగించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గానూ సి.నవదీప్,ఎన్.వి.ఎస్ రోషిణి అనుజ్ఞలు 466 మార్కులు సాధించగా సంజనశ్రీ 465 మార్కులు కైవశం చేసుకుంది. 17మందికి పైగా విద్యార్థులు 460కి పైగా మార్కులు సాధించారు. అలాగే బైపిసి విభాగంలో టి.మహిశ్రీ , ఆర్ సిద్దిక్‌లు 450 మార్కులు, కే.అనుష్క 448 మార్కులు సాధించారు. 440కి పైగా మార్కులను 9మంది విద్యార్థులకు కైవశం చేసుకున్నారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో టి.సాయి పర్ణిక 989 మార్కులు, వి.వాన్షిక 984, సాధించి సత్తా చాటారు. బైపిసి విభాగంలో టి.రితికాపర్ల్ 984 మార్కులు, టి.లాస్యశ్రీ 984 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యాసంస్థల జిఎం. రామూర్తినాయుడు విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించటం గర్వకారణమన్నారు. స్వర్గీయ కేవి.రత్నం ఆశీస్సులు, విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్‌ల నితంరత పర్యవేక్షణ , సరళమైన విద్యాబోధన ఇంతటి ఉత్తమ ఫలితాల సాధనకు పాటుపడ్డాయన్నారు. రానున్న రోజుల్లో వీరు మరితం ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కెవిడి.మనోజ్ కుమార్,అకడమిక్‌అడ్వైజర్ నరసయ్యానాయుడు, నీట్ హెడ్ రఘుపతినాయుడు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విశ్వసాయి విద్యార్థుల విజయకేతనం

నెల్లూరు,ఏప్రిల్15 ప్రభాతవార్త విద్య రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో నగరంలోని స్థానిక విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి విజయకేతనం ఎగురవేశారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గానూ ఎం.వెంకటచేతన్ శ్రీధర్‌రెడ్డి 468మార్కులతో రాష్ట్రంలో ప్రథమస్థానాన్ని కైవశం చేసుకున్నారు. అలాగే ఇ.సంకీర్తన 467,టి.మోక్షితరెడ్డి466, ఈ.తన్విక466, పి.గౌతమ్‌రెడ్డి 460 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో 455 మార్కులకు గానూ తుమ్మల లలిత 452 మార్కులు సాధించింది. తేజశ్విని450, షేక్.జువూరియా 450, వి.గాయత్రి 450 లతోపాటూ 49మంది విద్యార్థులు 445 కంటే అధిక మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గానూ సిహెచ్.శరణ్య988, జి.జనార్దన్ 988, జి.పవన్‌కుమార్‌రెడ్డి987 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో 1000 మార్కులకు గానూ షేక్.తస్లీమ్ 990, ఎస్ .సాయి మహిక 989, వై.వెంకటరేవంత్‌రెడ్డి 988, సాధించి సత్తాచాటారు. అలాగే 980 కిపైగా మార్కులను 35మంది విద్యార్థులకు కైవశం చేసుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ, డైరెక్టర్ వై.శివసంకేత్‌లు ర్యాంకర్లకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన అందరికి శుభాకాంక్షలు తెలిపారు. అత్యల్ప ఫీజులతో ఉన్నత విద్యను అందించటమే తమ విజయరహస్యమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన కృష్ణచైతన్య విద్యార్థులు

నెల్లూరు,ఏప్రిల్15 ప్రభాతవార్త విద్య రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో నగరంలోని స్థానిక కృష్ణచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గానూ జి.ఛాయశృతి466 మార్కులు సాధించి రాష్ట్రంలో ప్రథమ ర్యాంకును కైవశం చేసుకుంది. అలాగే ఎం.వెంకటధర్మేంద్ర, కే.ప్రవీన్ కుమార్,కెవివి ఓంకారేశ్వర్, కే.హిమవర్షిణి. పి.సాత్విక్‌లు 465 మార్కులు సాధించారు. ఎంఈసి విభాగంలో 500 మార్కులకు గానూ 495 మార్కులు కైవశం చేసుకుంది. సిఈసి విభాగంలో 500 కి గానూ పి.మీనాక్షి 492 మార్కులు సాధించి సత్తా చాటింది. బైపిసి విభాగంలో కే.చక్రధర్446,కే.ప్రసన్నలక్ష్మీ444 మార్కులతో ప్రథమ ర్యాంకులు కైవశం చేసుకున్నారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 980 మార్కులకు పైగా 26మంది , 970కి పైగా మార్కులు 78మంది సాధించారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. విద్యాసంస్థల డైరెక్టర్స్ ఆర్‌వి.కృష్ణారెడ్డి, పర్వతరెడ్డి రాణా ప్రమోద్‌రెడ్డిలు ఈ సందర్భంగా మాట్లాడుతు తమ విద్యార్థులు అన్నీ విభాగల్లో ప్రథమ ర్యాంకులు సాధించటం సంతోషంగా ఉందన్నారు. ఈ విద్యాసంవత్సరం నుండి ఎలైట్ బ్యాచ్ ద్వారా జెఈఈ , నీట్‌లల్లో టాప్ 100 ర్యాంకులే లక్ష్యంగా కోచింగ్ ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ రామాంజనేయులు రెడ్డి, రామ్‌గోపాల్‌రెడ్డి, పాయసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉధయం పాఠాలు.. మధ్యాహ్నం ప్రచారం

కోట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : కోట మండలం వెంకన్నపాళెంమోడల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులపై వివరించారు. విద్యా హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. బడిఈడు పిల్లలు బడిలో కోనసాగేలా చూడాలని కోరారు. పిల్లలు శారీరకంగా ఎదిగేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయులు మహ్మమ్మద్‌రజీ, సులోచనరాణీ, విద్యార్థులు పాల్గొన్నారు. అంతక ముందు చిట్టేడు ఎన్‌బిటి కాలనీలో అక్కడ ఉపాధ్యాయులు ఇంటింటి తిరుగుతూ ప్రచారం మరింత ఉదృత్తం చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆకర్షణీయమైన, విశాలమైన తరగతి గదులు, ఆట పాటల కోసం సువిశాలమైన ఆట స్థలాలు ఉన్నాయని తెలిపారు. పచ్చని మొక్కలు పెరిగేందుకు, కిచెన్ గార్డెన్ పెంచేందుకు అవసరమైన స్థలం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు, యూనిఫాం, బూట్లు, బ్యాగులు, బెల్టులు, పాఠ్య పుస్తకాలు ఇస్తారని తెలిపారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయుడు నాణ్యమైన విద్యను అందించడానికి తమవంతు కృషి చేస్తున్నామని తెలిపారు.

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమింపబడ్డ నారా లోకేష్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు

నెల్లూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త-వైద్యం : తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్‌ను నియమించడం పట్ల ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ సమర్ధవంతమైన, దూరదృష్టి గల నాయకుడిగా ఇప్పటికే తన ప్రత్యేకతను చాటుకున్నారని అన్నారు. పరిపాలనలో నైపుణ్యం, సాంకేతికతపై పట్టు, యువతను ఆకర్షించే నాయకత్వ శైలి లోకేష్‌ను ప్రత్యేక స్థానంలో నిలబెట్టాయని పేర్కొన్నారు. తాత నందమూరి తారక రామారావు మహోన్నత వారసత్వం, తండ్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, అభివృద్ధి దృక్పథం ఈ రెండింటి మేళవింపుగా లోకేష్ ఎదిగారని అబ్దుల్ అజీజ్ అన్నారు. తాతకు, తండ్రికి తగ్గ వారసుడిగా పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తే శక్తి, సామర్థ్యం లోకేష్‌లో మెండుగా ఉన్నాయని అన్నారు. ఆయన నేతృత్వంలో పార్టీ కొత్త శిఖరాలను అధిరోహిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. యువతకు స్ఫూర్తిదాయక నాయకుడిగా, భవిష్యత్తు రాజకీయాలకు దిశానిర్దేశం చేసే శక్తిగాలోకేష్ నిలుస్తారని కొనియాడారు. ఈ సందర్భంగా లోకేష్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనకు సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అబ్దుల్ అజీజ్ తెలిపారు. అలాగే తనను రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించిన చంద్రబాబు, లోకేష్లకు ధన్యవాదాలు తెలిపారు. పొలిట్ బ్యూరో సభ్యులుగా నియమితులైన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నుంచి పలు పదవుల్లో నియమించబడ్డ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో 'శ్రీ నేతాజీ వికాస్' విద్యార్థుల ప్రభంజనం

వింజమూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : బుధవారం విడుదలైన ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో వింజమూరులోని శ్రీ నేతాజీ వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపరిచి విజయ దంకా మోగించారు. ప్రతి ఏటా లాగే ఈ ఏడాది కూడా కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా అత్యుత్తమ మార్కులు సాధించి, పట్టణ కీర్తిని దశదిశలా చాటారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో సీహెచ్ కార్తికేయ(463/500), కే.సాహితీ (463) ప్రథమ స్థానంలో నిలవగా, పి.అలేఖ్య(462), వై.వెంకట దీప్తి(461), ఆర్.మదన్ మోహన్‌రెడ్డి(461), ఎం.మోహన్ శివశంకర్(461), ఎం.సుస్మిత(460),ఓ. నవ్యశ్రీ (460) మార్కులతో సత్తా చాటారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో కావలి డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానంలో యు.స్వాతి 1000కిగాను 991 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారు. వీరితో పాటు పి.లక్ష్మీప్రియ(989), ఎం.లక్ష్మీ ప్రియ(988), వై.మోహన్‌రెడ్డి(987), సీహెచ్ మధు అక్షయశ్రీ(986), జి.లాస్య(985), జి.లోకేష్(984), డి.లతశ్రీ(983), ఎల్వీ మేఘన(980), డి.గోవర్ధన్(980) మార్కులతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కేవీ రత్నం విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యం, వింజమూరులో అన్ని రకాల వసతులతో కూడిన అధునాతన భవనాలు, డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేశాం. అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణ, క్రమశిక్షణతో కూడిన బోధన వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి. అతి తక్కువ ఫీజులతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం మా ప్రత్యేక అని పేర్కొన్నారు. అనంతరం మిఠాయిలు పంచుకుని విద్యార్థులు, అధ్యాపకులు సంబరాలు జరుపుకున్నారు.

నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి జోరు.. 5 కోట్ల రోడ్డు పనులకు శంకుస్థాపన

నెల్లూరు రూరల్ ఏప్రిల్ 15, ప్రభాతవార్త నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. ధనలక్ష్మీ పురంలో నెల్లూరు-కృష్ణపట్నం రహదారికి 5 కోట్ల రూపాయల వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రోడ్లు ,భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి హా జరై పనులను ప్రారంభించగా, రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోడ్లు దెబ్బతిన్నాయని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం గుంతలు లేని ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. యువనేత నారా లోకేష్ పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువస్తూ అభివృద్ధికి కృషి చేస్తుండగా, ప్రతిపక్ష నాయకులు అభివృద్ధిని అడ్డుకునే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో చరిత్ర సృష్టించే అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి తక్షణమే నిధులు మంజూరు చేసి అనేక రహదారుల నిర్మాణానికి సహకరిస్తున్నందుకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సందర్భంగా మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డికి నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. పొట్టేపాలెం కలుజు వద్ద నిర్మితమైన వంతెన దశాబ్దాల కల సాకారం కావడం వెనుక మంత్రి కృషి కీలకమని కొనియాడారు. అధికారాన్ని వదిలి ప్రజల కోసం ప్రతిపక్షంలోకి రావాలంటే ధైర్యం కావాలని, ఆ ధైర్యాన్ని చూపిన నాయకుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని మంత్రి ప్రశంసించారు.స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మూగజీవాలపై టిప్పర్ బీభత్సం 32 గొర్రెలు మృతి

కలువాయి ఏప్రిల్ 15 ప్రభాతవార్త : మండలంలోని వెంకటరెడ్డిపల్లి జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారు జామున మూగజీవాలపై టిప్పర్ భీభత్సవం చేసింది. 32 గొర్రెలు మృతి చెందాయి. మేతకోసం కలువాయి నుండి ఉప్పలపాడు వైపు వెళుతున్న గొర్రెల మందపై వేగంగా వచ్చిన టిప్పర్ దూసుకెళ్ళింది.మృత్యువాత పడ్డ గొర్రెలు, మండలంలోని ఉయ్యాలపల్లికు చెందిన రొండ్ల నాగేష్ నాలి సుధాకర్‌విగా గుర్తించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కోటయ్య తెలిపారు.

ఇంటర్ ఫలితాలలో గీతాంజలి విద్యార్థులు విజయదుందుబి

కావలి,ఏప్రేల్15,ప్రభాతవార్త:ఇంటర్ మీడియట్ పరీక్షా ఫలితాలలో కావలి క్రిష్టియన్‌పేటలోని గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందుబి మ్రో గించారు.జినియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో వన్నెంపల్లి వివేక్ 462 మార్కులు,పల్ల శ్రీచరణ్ 460 మార్కులు,బొప్పరాజు నిషిత 440 మార్కులతో ప్రదమద్వితీయ,తృతీయ స్థానాలు సాదించారు.బైపిసి విభాగంలో బండిశాల నరసింహ 352 మార్కులు ,సిఇసి విభాగంలో ఎస్‌కె ఇమ్రాన్ 364 మార్కులతో కళాశాలటాపర్‌లగ నిలిశారు.సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఎస్‌కె జిలాని 838 మార్కులు,బైపిసిలో ఎం శివాని 773 మార్కులు,సిఇసి విభాగంలో యు మహిమకుమారి 736 మార్కులతో కాలేజి ప్రథములుగ నిలిచారు.మొత్తం 70శాతం ఉత్తీర్ణత సాదించడం విశేషం.ఈసందర్బంగ బుదవారం జరిగిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ బివి సాయికుమార్ ,ప్రిన్సి పల్ ఎం రాజేంద్ర,సీనియర్ అద్యాపకులు బి శ్రీనివాసులు, సాహిత్య ,హరిణి ,క్రాంతిలు పాల్గొని విద్యార్దులనుఅభినందించారు.

ఇంటర్ ఫలితాలలో విజ్ఞాన్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

చేజర్ల ఏప్రిల్ 15 ప్రభాతవార్త చేజర్ల మండలంలోని విజ్ఞాన కళాశాలలో చదువుతున్న విద్యార్థినులు బుధవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల కరస్పాండెంట్ ఎం సుధాకర్‌రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో సెకండ్ ఇయర్ విద్యార్థి షేక్ ఆసీన్ తాజ్ 978/1000 సాధించడం జరిగిందన్నారు. అలాగే ఫస్టు ఇయర్ విద్యార్థికె వర్ష 447/ 470 మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన ప్రతి ఒక్క విద్యార్థినికిలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన జనసేన ఉద్యమిసభ్యుడు

- "వేములపాటి" చొరవతో ఆర్థికచేయూతనిచ్చిన ఆపార్టీనాయకులు

నెల్లూరు,ఏప్రిల్15 ప్రభాతవార్త-విద్య : కావలి నియోజకవర్గం , దగదర్తి మండలం, అనంతవరం గ్రామానికి చెందిన జనసేన ఉద్యమి నేత కూనపరెడ్డి విజయ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలపాలై నగరంలోని స్థానిక మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం చికిత్స పొందుతున్న బాధితుడిని స్థానిక ఆసుపత్రిలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, నాయకులు చిట్టమూరు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి లు కలిసి పరామర్శించారు. అనంతరం బాధితునికి చికిత్స నిమిత్తం రూ.లక్ష రూపాలయ నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతు తమ పార్టీ ఉద్యమి నేత రోడ్డు ప్రమాదానికి గురై ఇబ్బందులు పడుతున్నారన్న సమాచారం మా పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కోచైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్‌కు తెలియటంతో వెంటనే తమను అప్రమత్తం చేశారన్నారు. బాధితుని గ్రామంలో వెంటనే కొంత నగదును సేకరించటం జరిగిందని, అలాగే టిడ్కో చైర్మన్‌రూ 10వేలు, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి రూ.10వేలు, ఆస్ట్రేలియా దేశం క్వీన్‌లాండ్‌కు చెందిన అడపా పవన్ కొద్దిమేర ఆర్థిక సాయం చేయటం జరిగిందన్నారు. మొత్తంగా లక్షరూపాయలను సేకరించి బాధితునికి నేడు అందించటం జరిగిందన్నారు. తమ ఆపార్టీ అధినేత పవన్‌కళ్యాన్ ఆశయ స్థానలో బాగంగా జనసేన కుటుంబ సభ్యులు అందరూ ఐక్యంగా వేములపాటి అజయ్‌కుమార్ పిలుపుమేరకు ఏకమై నగదును సేకరించి బాధితునికి అండగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. బాధితుడు విజయ్ త్వరగా కోలుకుని ఇంటికి తిరిగి రావాలని కోరారు. నగదు సేకరణలో తమకు సహకరించిన అందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్టమూరు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా సంయుక్తకార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, , సనత్‌కుమార్, హరి, చంగయ్య, కార్తీక్, శ్రీకాంత్, రమేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో శ్రీ శివసాయి విజయకేతనం

కలువాయి ఏప్రిల్ 15 ప్రభాతవార్త : 2025 - 26 విద్యా సంవత్సరం ఇంటర్ పరీక్ష ఫలితాలలో బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో శ్రీశివసాయి జూనియర్ కళాశాల మండల స్థాయిలో విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారు. 163 మంది విద్యార్థులకు గాను 160 మంది ఉత్తీర్ణత అయ్యారని కళాశాల ప్రిన్సిపల్ నరేంద్రకుమార్ తెలిపారు. మొదటి సంవత్సరం ఎం.వినయ్ 470కి 455, అదే విధంగా రెండో వ సంవత్సరం సిహెచ్ దాశరథి చరణ్, 1000 మార్కులకు గాను 972 మార్కులు సాదించారని 98.1 శాతం ఉత్తీర్ణత శాతం సాధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులను అభినందించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపండి

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

ఇందుకూరుపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారాలు చూడపడానికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి. ఇందుకూరుపేట మండలంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ప్రజా దర్బార్‌కు వచ్చే ప్రతి ఒక్కరు ఏదో ఒక సమస్యతో మన వద్దకు వస్తారని వారి పట్ల సానుభూతితో వ్యవహరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి ఇంటి పట్టాలు, రీ సర్వే సంబంధ సమస్యలపై ఎక్కువగా వినతిపత్రాలు రావడం చూసిన ఆమె వేదికపై నుంచే జాయింట్‌కలెక్టర్‌కి ఫోన్ చేసి త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేయాలని చెప్పారు. చాలా గ్రామాలలో తాగునీరు, డ్రైన్లు, స్మశాన వాటిక స్థలాల సమస్యల తన దృష్టికి వచ్చాయని దశల వారీగా ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టానని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి హామీ ఇచ్చారు. ఒక అర్జీ ఇస్తే, అది ఎన్ని రోజుల్లో పరిష్కారం అవుతుందో ప్రజలకు వివరించి మానవతా దృక్పథంతో ఎలా సహాయం చేయవచ్చో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగానికి సామాన్య ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కోవూరు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్య సాధనలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ మురళి, ఎంపీడీవో నాగేంద్ర, గ్రామీణ తాగునీటి సరఫరా అధికారి కార్తీక్, ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాసులురెడ్డిలతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పదవ తరగతి సీబిసి ఫలితాలలో అత్యధిక మార్కులు సాదించిన నలంద

కావలి,ఏప్రిల్ 15, ప్రభాతవార్త కావలి గాయత్రి నగర్‌లోని నలంద సిబిసి పాఠశాలకు చెందిన విద్యార్థులు 33మంది పదవ తరగతి పరీక్షకు హాజరుకాగ అందరు ఉత్తీర్ణులై 500 మార్కులకు గాను 450 మార్కులు సాదించారు.ఈసందర్భంగ పలువురు విద్యార్థులను అభినందించారు.పాఠశాల కరస్పాండెంట్ మజహర్ మాట్లాడారు.సిబిసి పరీక్షలలో మొదటి ఏడాదే నూరుశాతం ఉత్తీర్ణత సాదించినందుకు పాఠశాల ప్రిన్సిపల్‌ను,ఉపాధ్యాయులను అభినందించారు.పాఠశాల ప్రిన్సి పల్ రాణి,పి మోహన్ మాట్లాడుతు సంవత్సరం మొత్తం పడిన కష్టానికి ఈమార్కులు నిదర్శనమని తెలిపారు.విద్యార్థులు 60శాత పైగ ఎక్కువ తెచ్చుకున్నందుకు అభినందనలు తెలియజేశారు.తమకు అన్ని విదాల సహకరించిన తల్లి,దండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్ ఫలితాలలో నారాయణ విద్యార్థుల ప్రభంజనం

కావలి,ఏప్రిల్ 15, ప్రభాతవార్త జూనియర్,సీనియర్ ఇంటర్ ఫలితాలలో కావలి నారాయణ విద్యార్థులు టౌన్ ఫస్ట్ సాదించి ప్రబంజనం సృష్టించారు.ఈఫలితాలలో సీనియర్ ఇంటర్‌లో కావలి టౌన్ ఫస్ట్‌గ జి ముకేష్ 990 మార్కు లు,జి ఇందుప్రియ 989 మార్కులతో టౌన్ సెకండ్‌గ నిలిచింది.జూనియర్ ఇంటర్‌లో టౌన్ ఫస్ట్‌గ జె కావ్యప్రీతి,ఎం మనశ్విని,ఇతర విద్యార్థులు 466 మార్కులు సాదించారు.కావలి టౌన్ సెకండ్‌గ వి వెంకటవీరసాయిసుదీప్తి 465 మార్కులు సాదించడం జరిగింది.ఈసందర్భంగ బుదవారం నారాయణ జూనియర్ కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు,అద్యా పకు లకు,అద్యాపకేతర బృందానికి నారాయణ విద్యాసంస్థల జిఎం విజయభాస్కర్‌రెడ్డి,ఎజిఎం బాలకృ ష్ణారెడ్డి,డీన్ రాజేష్,ప్రిన్సిపల్ నాగిరెడ్డి ఉత్తమ ఫలితాలను సాదించిన విద్యార్థులను అభినంది ంచారు .జూనియర్ ఇంటర్‌లో 12మంది 460కి పైగ మార్కులు,36మంది 450కి పైగ మార్కులు సాదించారు.సీనియర్ ఇంటర్‌లో 980 మార్కులకు పైన 10మంది,970 మార్కులపైన 26మంది,950 మార్కులకు పైన 53మంది విద్యార్థులు సాదించడం జరిగింది.

విజయ దుందుబి మ్రోగించిన శ్రీనివాస విద్యార్థులు

కావలి,ఏప్రిల్ 15, ప్రభాతవార్త ఇంటర్ ఫలితాలలో కావలి ఉదయగిరి రోడ్‌లోని శ్రీశ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ దుందుబి మ్రోగించి అందరి ప్రశంశలు పొందారు.సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో సమాది చందన,సనగిరి వర్షిత,ఇరువూరు రీతుప్రియలు 990 మార్కులతో టౌన్ ఫస్ట్ సాదించగ పదిమంది విద్యార్థులు 980 మార్కులు సాదించి అత్యుత్తమ ప్రతిభను కనపరచారు.ఎంపిసి విభాగంలో పసుపులేటి లక్ష్మీప్రణతి 465 మార్కులతో టౌన్ సెకండ్,తన్నీరు మణితేజ 464 మార్కులతో టౌన్ తృతీయ స్థానాలు సాధించగ 11మంది విద్యార్థులు 460 మార్కులకు పైగ సాదించడం జరిగింది.జూనియర్ ఇంటర్ సిఇసి విభాగంలో ఎలమందల లావణ్య 485 మార్కులు,కావలి వైష్ణవి477,గోరంట్ల మైత్రి 472 మార్కులతో టౌన్ ఫస్ట్,టౌన్ సెకండ్,తృతీయ స్థానాలను సాదించడం జరిగింది.అద్భుత ఫలితాలు సాదించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ బట్టేపాటి అశోక్‌కుమార్,ప్రిన్సిపాల్ బొట్టపాటి మాలకొండయ్య,డైరెక్టర్‌లు కె కోటేశ్వరరావు,ఎం మాలకొండయ్య,జి రమణారెడ్డి,జెఎస్ కిరణ్‌కుమార్,పి సంధ్యారాణి,ఎన్ రమేష్,వి శ్రీమంత్‌లు అబినందించారు.

డీలిమిటేషన్‌తో దక్షిణాద్రి రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్‌రెడ్డి

నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : ప్రధాని మోడీ, రాజకీయ లబ్ది కోసమే డిలిమిటేషన్ వ్యవహారాన్ని తెరమీదకు తెచ్చారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. నెల్లూరులోని ఇందిరా భవన్‌లో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం ప్రధానమంత్రి చేపట్టబోయే డిలిమిటేషన్‌తో జనాభా ప్రతిపాదికన సీట్ల పెంపు జరుగుతుందని, దీని మూలంగా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. జనాభా వ్యత్యాసంతో ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెరుగుతాయని, దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గే అవకాశం ఉన్నందున దక్షిణాది రాష్ట్రాల రాజకీయ పార్టీల ఉనికికే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ తదితర రాష్ట్రాలలో బీజేపీ ఉనికి తక్కువ కాబట్టి ఉత్తరాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు గణనీయంగా పెంచుకోవడం వలన ప్రధానమంత్రి ఎంపికలో దక్షిణాది రాష్ట్రాల పాత్ర ఉంకూడదనే ఉద్దేశంతోనే డీ లిమిటేషన్ ప్రారంభించారని స్పష్టం చేశారు. ఇందిరాగాంధీ దేశ ప్రధానిగా ఉన్న సమయంలో 25 ఏళ్ల పాటు పార్లమెంటు స్థానాలు పెంచలేదని, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే ఉద్దేశంతోనే ఆ చర్యకు పూనుకోలేదన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తక్కువ ఉన్నారనే కారణంతో అప్పటి ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి కూడా డిలిమిటేషన్‌కు పూనుకోలేదని గుర్తు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎన్డీఏ ప్రభుత్వ వైఖరి అభ్యంతకరం: కాంగ్రెస్ ప్రభుత్వం 2010వ సంవత్సరంలోనే పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపి, రాజ్యసభకు పంపగా అక్కడ బీజేపీ మద్దతు తెలపలేదని, దాని కారణంగా మహిళా రిజర్వేషన్ బిల్లు ఆగిపోయిందని వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోడీ అత్యవసరంగా పార్లమెంటు సమావేశంఏర్పాటు చేసి మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెడతామని చెబుతూ, ఈ బిల్లు అమలు మాత్రం 2029లో చేస్తామని చెప్పడం రాజకీయ లబ్ది కోసమేనన్నారు. ప్రస్తుతం బెంగాల్ , కేరళ, తమిళనాడు తో పాటు కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయని, వాటిలో లబ్దిపొందేందుకు మాత్రమే ఎన్డీఏ సర్కారు ఈ పద్దతిని అనుసరిస్తుందన్నారు. ఈ రాజకీయ కుట్రలపై దేశ ప్రజలు ఆలోచించుకోవాలని కోరారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు చెల్లించే పన్నుల్లో కూడా కేంద్రం వ్యత్యాసం చూపుతుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి ఒక రూపాయి పన్ను కడితే తిరిగి ఏపీకి 60 పైసలు మాత్రమే వెనక్కు ఇస్తున్న కేంద్రం, బిహార్ రాష్ట్రానికి మాత్రం ఒక రూపాయి పన్ను కడితే 6 రూపాయలు తిరిగి చెల్లిస్తుందని డి లిమిటేషన్ మూలంగా దక్షిణాది రాష్ట్రాల ప్రజలు తీవ్రంగా నష్టపోతారని కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

ఎల్‌నినో ద్వారా కలిగే నష్టాలు, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన అవసరం

నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త నెల్లూరు జిల్లాలోని కందుకూరు డివిజన్, నెల్లూరు డివిజన్ పరిధిలో ఉన్న మండలాల ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి నెల్లూరులో బుధవారం శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కన్నయ్య, రీజనల్ టెక్నికల్ కోఆర్డినేటర్ రవి చంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ శిక్షణలో ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ఎదుర్కొనే సవాళ్లు, వాటిని ఎదు ర్కొనే ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై ప్రత్యకంగా అవగాహన కల్పించారు. వర్షాభావ పరిస్థితులు, నీటి నిర్వహణ, మల్చింగ్ విధానాలు, పంటల ఎంపిక, జీవామృతం వంటి సహజ ఇన్‌పుట్‌ల వినియోగంపై సిబ్బందికి సమగ్ర శిక్షణ అందిస్తున్నారు. అలాగే, ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు రైతులకు ఎలా సలహాలు ఇవ్వాలి, గ్రామస్థాయిలో ఎలా అమలు చేయించాలి అనే అంశాలపై కూడా ప్రాక్టికల్ మార్గదర్శకాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా సిబ్బంది తమ పరిధిలోని రైతులకు మరింత సమర్ధ వంతంగా సేవలు అందించడానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటారు. శిక్షణ అనంతరం గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయం విస్తరణలో సిబ్బంది కీలక పాత్ర పోషించనున్నారు.

శ్రీవివేకానంద విద్యార్థుల విజయభేరి

వింజమూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : వింజమూరులోని శ్రీవివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో విజయభేరి మోగించారు. కళాశాలకు చెందిన సీనియర్ ఇంటర్ విద్యార్థులు 1000 మార్కులకు మార్తుల వైష్ణవి 990, బలుమూరి యశస్విని 990, పల్లాల మన్విత 989, దుంప శ్రీవర్షిణి 983, షేక్ మహిళా 980 ఎంపీసీ నందు ఈ విద్యార్థులు విజయం సాధించగా బైపీసీ నందు 981 మార్కులతో షేక్ షామీన్ తాజ్ విజయాన్ని సాధించింది. అలాగే జూనియర్ ఇంటర్ విద్యార్థులు 470 మార్కులకు గాను గంగవరపు జ్ఞాపిక 464 ఆలవెంకట హైందవి 463, చిలకల దీప్తి రెడ్డి 463, ఎస్‌కే ఇర్ఫాన్ 463, చల్లా దేవి ప్రియా రెడ్డి 462, సంగటి శ్రావ్య 462, కొండ్రెడ్డి సుమంత్ రెడ్డి 462, నీచు హర్షిని 462, శనివరపు సాయి ప్రేమ్ కుమార్‌రెడ్డి 462, లెక్కల దీపిక 462, బడితల అశోక్ 461, ఈ విద్యార్థులు ఎంపీసీ నందు విజయం సాధించగా బైపీసీ నందు 450 మార్కులకు గాను షేక్ నహీన 437 ముప్పూరి సుమలత 431 మార్కులు సాధించి విజయభేరి మ్రోగించారు. ఈ విద్యార్థులను కళాశాల యాజమాన్యం అధ్యాపక బృందం అభినందించారు.

సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా

- జిల్లాలో ప్రతి వారం " పల్లె వీక్షణం"- అన్ని అంశాలను పరిశీలించి సమీక్షించిన కలెక్టర్

ఆత్మకూరు,ఏప్రిల్15,ప్రభాతవార్త: ఆత్మకూరు మండలం నబ్బీనగరం, బోయిల చిరువెళ్ళ గ్రామాల్లో బుధవారం జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా జిల్లా యంత్రాంగంతో కలసి " పల్లె వీక్షణం" కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. నబ్బీనగరం, బి.చిరువెళ్ళ గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బి.చిరువెళ్ళలో రైతు సేవా కేంద్రం, విలేజ్ హెల్త్‌క్లినిక్, అంగన్‌వాడీ కేంద్రం, హౌసింగ్ కాలనీ, మినీ గోకులం లను సందర్శించారు. నబ్బీనగరంలో ఉపాధిహామీ పనుల వద్దకు నేరుగా వెళ్ళి కూలీలతో మాట్లాడారు. బోయిలచిరువెళ్ళ గ్రామంలోని వీధుల్లో నడుచుకుంటూ ప్రజల నుంచి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి , స్థానిక అధికారుల పనితీరుపై స్వయంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వారం ఒక గ్రామంలో అధికార యంత్రాంగం తో కలసి సమగ్రంగా పర్యటించి నేరుగా ప్రజలతో మమేకమయ్యే కార్యక్రమే పల్లె వీక్షణమని కలెక్టర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని సమీక్షిస్తామని, ఏవైనా సమస్యలుంటే ప్రజలనడిగి తెలుసుకుంటామన్నారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయా, గ్రామస్థాయిలో అధికారుల పనితీరు ఎలా ఉంది లోటుపాట్లను లోతుగా తెలుసుకుంటామన్నారు. గ్రామంలో ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా పల్లె వీక్షణ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు.రైతు సేవా కేంద్రంలో కలెక్టర్ మాట్లాడుతూ మొదటి పంట ధాన్యాన్ని మద్ధతు ధరకంటే ఎక్కువగా విక్రయించడం సంతోషకరమన్నారు. రెండవ పంటకు కూడా పుష్కలంగా సాగునీరు అందిస్తామని భరోసా ఇచ్చారు. త్వరలోనే సాగునీటి సలహా మండలి సమావేశం నిర్వహించి జిల్లాలో రెండోపంటకు సాగునీటి విడుదలపై నిర్ణయం తీసుకుంటామన్నారు. తొలుత బొయిల చిరువెళ్ళ గ్రామంలో రైతు సేవా కేంద్రంలో చాంపియన్ ఫార్మర్ ఈగ సుబ్బారెడ్డికి పశువుల దాణాను, పలువురు రైతులకు నవధాన్యాలను కలెక్టర్ పంపిణీ చేశారు.



వేసవిలో పశువుల దాహం తీర్చేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన నీటి తొట్టెలను ఆయన పరిశీలించారు. జలజీవన్ మిషన్ ద్వారా నిర్మిస్తున్న ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం బోయిలచిరువెళ్ళ ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారులతో ముచ్చటించారు. వారి అభ్యసన సామర్థ్యాలను నేరుగా పరిశీలించారు. పిల్లలకి అందిస్తున్న ఆహారం, పిల్లల హాజరు,నమోదు, బరువు, ఎత్తు తదితర విషయాలను తెలుసుకున్నారు. చిన్నారులను కంటికి రెప్పలా కాపాడుకంఉటూ విద్యాబుద్ధులు నేర్పించాలని అంగన్‌వాడీ నిర్వాహకులకు సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లాపరిషత్ సిఇఒ శ్రీధర్‌రెడ్డి, డిపిఒ డి.వసుమతి, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, డిఎంఅండ్‌హెచ్ డాక్టర్ సుజాత, ఐసిడిఎస్ పిడి బి.హేనాసుజన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ విజయభాస్కర్, పశుసంవర్ధక శాఖ జెడి రమేష్‌నాయక్, ఆత్మకూరుఆర్‌డిఒ బి.పావని, ఆత్మకూరు మండలాధ్యక్షులు కేతా వేణుగోపాల్‌రెడ్డి, తహసిల్దార్ పి.పద్మజాకుమారి, ఎంపిడిఒ పి.రఫీఖాన్, మండల వ్యవసాయాధికారికె.కిషోర్‌బాబు, ఉపాధిహామీ పథకం ఎపిఒ మధు, ఐసిడిఎస్ సిడిపిఓ పి.సునీలత, సూపర్‌వైజర్ జి.కస్తూరి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ కొండయ్య, మాజీ సర్పంచ్‌లు కరేటి హజరత్‌రెడ్డి, రావూరు రత్నాకర్‌రెడ్డి, బొలిగర్ల వెంకటేశ్వర్లు, చెవుల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకుడు షేక్ హుసేన్ వివిధ శాఖల అధికారులు, వీఆర్ఒలు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

మా ఎమ్మెల్యే ప్రశాంతమ్మకు ఉన్నత పదవి రావడం

హర్షనీయం బుచ్చిలో అంబరాన్ని అంటిన సంబరాలు

బుచ్చి ఏప్రిల్ 15 ప్రభాతవార్త : కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని పోలిట్‌బ్యూరో సభ్యురాలుగా అధిష్ఠానం ప్రకటించడంతో బుచ్చిరెడ్డిపాళెంలో టిడిపినాయకులు,కార్యకర్తలు బాణా సంచాని కాల్చి ,స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మొదట పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యాక్షులు ఎం.వి శేషయ్య మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ ఎప్పుడైన

కష్టపడ్డ వారిని గుర్తిస్తుందని అన్నారు. అధికారం వచ్చిన 22 నెలలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సేవలను గుర్తించి ఇంత పెద్ద పదవిని ఇవ్వడం అభినందనీయమని అన్నారు. టిడిపి అధిష్ఠానం నిజాయితీకి పట్టం కట్టారని అన్నారు.అనంతరం కనకదుర్గామ్మ దేవస్థానం ఆలయం గౌరవాధ్యక్షులు పుట్టా సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి త్వరలో మంత్రి కావాలని ఆయన కాంక్షించారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నీతినిజాయితీకి మారుపేరు అని ఆయన కొనియాడారు. జిల్లాలో వేమిరెడ్డి దంపతులు చేస్తున్న దాతృత్వాన్ని, వారు జిల్లాలో చేస్తున్న సేవలను గుర్తించి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆమె శ్రమకు గుర్తింపు నిచ్చారని అన్నారు.టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు మాట్లాడుతు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ,నారాలోకేష్ ఆశీస్సులతో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి క్రియాశీలకమైన పదవి రావడం హర్షనీయమని అన్నారు. భవిష్యత్తులో ఆమెకు మరిన్ని పదవులు రావాలని కాంక్షించారు.అనంతరం క్లష్టర్ ఇంచార్జి వింజం రామానాయుడు మాట్లాడుతు టిడిపిలో పోలిట్ బ్యూర్ సభ్యులు అనే బాధ్యత చాలా కీలకమైనది. ఈ పదవి ఎంతో సీనియార్టీ ఉండేవాళ్ళకు తప్ప వేరోవారికి ఇవ్వరు. అటువంటిది 22 నెలలో ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఇవ్వడం అభినందనీయమని అన్నారు. వేమిరెడ్డి దంపతుల నీతినిజాయితీకి ఇది నిదర్శనమని ఆయన కొనియాడారు. అనంతరం నీటి సంఘం అధ్యక్షులు బత్తల హరికృష్ణా మాట్లాడుతు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి పార్టీలో పోలిట్ బ్యూర్ సభ్యురాలుగా ఇవ్వడం కోవూరు నియోజకవర్గానికే దక్కిందని గౌరవం అని అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తు అనేక పదవులు పొందుతున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మరెన్నో పదవులు పొందాలని వారు కాంక్షించారు. ఈకార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యాక్షులు ఎం.వి శేషయ్య,టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు,కనదుర్గమ్మ దేవస్థానం గౌరవాధ్యక్షులు పుట్టా సుబ్రమణ్యంనాయుడు, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, రూరల్ అధ్యక్ష/లు జగదీష్,రేబాల నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు బత్తల హరికృష్ణా, మోర్ల మురళీ, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ,దుగ్గిశెట్టి హరినాద్,కిషోర్, క్లషర్ ఇంచార్జి వింజం రామానాయుడు, మైనార్టీనాయకులు అక్తర్,పఠాన్ మహబూభాషా, సుభానీ, మహేంద్ర,మౌళి, సొల్లేటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంను పరిశుభ్రంగా ఉంచుకుందాం

– పురపాలక సంఘం కమిషనర్ వెంకటేశ్వర్లు

గూడూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : గూడూరు పట్టణంలో ఈ నెల 16వ తేదీ నుండి స్వచ్ఛ సర్వేక్షన్ టీం పట్టణంలో సర్వే నిర్వహిస్తుందని ప్రధానంగా పారిశుద్ధం కాలువలు చెత్త కలెక్షన్ వాటిపై సర్వే జరుగుతుందని ప్రజలందరూ సహకరించాలని గూడూరు పురపాలక సంఘ కమిషనర్ వెంకటేశ్వర్లు కోరారు. గూడూరు పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కమీషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 16వ తేదీ నుండి స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే జరుగుతుందని పురపాలక సంఘంలో చెత్త కలెక్షన్ తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం రోడ్లపై చెత్త వేయకుండా చూడడం వీటిపై సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రజలందరూ పారిశుధ్యకార్మికులు వచ్చినప్పుడు చెత్త అందించి రోడ్లపై చెత్త వేయకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో మన మున్సిపాలిటీకి మంచి ర్యాంకు వచ్చేందుకు సహకరించాలని కోరారు.

అగ్ని ప్రమాదాల పై అప్రమత్తంగా ఉండాలి

– అగ్ని మాపక అధికారి డి.వి.రమణయ్య

గూడూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : అగ్నిమాపక వారోత్సవాలులో భాగంగా రెండోవ రోజు గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ ఇందిరా నగర్‌లో ఫైర్ సేఫ్టీ పై గూడూరు అగ్నిమాపక అధికారి డి.వి.రమణయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే స్టేషన్‌లో ఏ.సి ఫైర్స్, ఎలక్ట్రికల్ ఫైర్స్, స్టేషన్ పరిది లో ప్రేలుడు పదార్థాలు రవాణ వల్ల, బీడి సిగరెట్ తాగడము వల్ల వచ్చే ప్రమా దాలు గురించి అవగాహన కల్పించారు. అదే విధంగా ఆర్టీసీ బస్టాండ్ లో ఆయిల్ ఫైర్స్, ఎలక్ట్రికల్ ఫైర్స్ గురించి అవగాహన కల్పించారు. ఇందిరా నగర్‌లో గృహిణులకు గ్యాస్ ప్రమాదాల పై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, సిటిఐ ప్రసాద్, ఆర్‌పిఎఫ్ఎస్ఐ లీలాకృష్ణ, మూర్తి, ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మి, అగ్నిమాపక సిబ్బంది నారాయణ, చంద్ర శేఖర్, మహేంద్ర, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పోటు పాలెం జాతీయ కూడలి మార్గాన్ని పునరుద్ధరించాలి

– వైసీపీ సీనియర్ నాయకులు కోడూరు మీరా రెడ్డి

గూడూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : చిల్లకూరు జాతీయ రహదారి నుండి గూడూరులోకి వచ్చే పోటు పాలెం సర్కిల్ మార్గాన్ని రోడ్డు ప్రమాదాలు నివారణకై అధికారులు మూసివేశారు. గూడూరు నుండి చెన్నై వైపు వెళ్లే వాహనాలు జాతి రహదారిపై ఆదిశంకర కాలేజీ వరకు వెళ్లి అక్కడ యూటర్న్ తీసుకొని ప్రయాణించాలని, నెల్లూరు నుండి గూడూరు వైపు వచ్చే వాహనాలు వరగలి క్రాస్ రోడ్డు వద్దకు వెళ్లి యూటర్న్ తీసుకొని గూడూరులోకి వచ్చేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. దీనిపై వైసీపీ నాయకులు మీరా రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకై చిల్లకూరు జాతీయ రహదారి వద్ద ప్రజలు ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా అధికా రులు రోడ్డును మూసివేశారని దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని అంతే తప్ప పూర్తిగా రోడ్డును మూసివేయడం సరికాదని అన్నారు. రెండు రోజుల్లోగా రాకపోకలు ప్రారంభమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రజలతో ధర్నా చేపడతామని హెచ్చరించారు.

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

గూడూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్‌ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను అన్నారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మునిసిపల్ శాఖ మాత్యులు పొంగూరు నారాయణ, దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్, ఎం.ఎల్.సి బీదా రవిచంద్ర, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావు, పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మికి ధన్యవాదాలు తెలిపారు. గూడూరు టవర్ క్లాక్ సెంటర్లో తెలుగు తమ్ముళ్లు బాణాసంచాలు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మతిస్థిమితం లేని వ్యక్తి మృతి



గూడూరు రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : గూడూరు పట్టణ పరిధిలోని జాతీయ రహదారి పై గుర్తు తెలియని వాహనం ఢీకొని మతి స్థిమితం లేని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. గూడూరు రూరల్ ఎస్ఐ తిరుపతయ్య వివరాల మేరకు నెల్లూరు నుండి చెన్నై వైపు వెళ్ళే రోడ్డు మార్గంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొని మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెందాడు అన్నారు. మృతుడు వయస్సు సుమారు 45 సంవ త్సరాలు ఉంటుందన్నారు. మృతుడు బిక్షాటన చేస్తూ జీవిస్తుంటాడని విచారణలో తేలిందన్నారు. అనం తరం మృతదేహాన్ని గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మత్స్యకారులకు తీపి కబురు అందించిన ప్రభుత్వం

కోట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : జిల్లాలోని మత్స్యకార కుటుంబాలకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. సముద్రమే జీవనాధారంగా బతుకుతున్న వేలాదిమంది మత్స్యకారుల సంక్షేమానికి భారీ ఆర్థిక ప్యాకేజిని ప్రకటించింది. సముద్రంలో చేపలవేట నిషేధం విధించిన సమయంలో మత్స్యకారులు ఉపాధి కోల్పోతారు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం మత్స్యకారుల సేవలో పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించనుంది. ఈ సహాయాన్ని ఏప్రిల్ 30వ తేదీన మత్స్యకారుల బ్యాంకు ఖాతాల్లో జమచేయనున్నారు. ఆ మేరకు ఈ నెల 17వ తేదీ నుంచి మత్స్యకార గ్రామాల్లో లబ్ధిదారుల జాబితా తయారు చేస్తామని మత్స్యశాఖ అధికారి రెడ్డి నాయక్ 'ప్రభాతవార్త'కు తెలిపారు.

టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా మట్టం శ్రావణి రెడ్డి

గూడూరు రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు మట్టం శ్రావణి రెడ్డిని టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కమిటీలో ఎంపిక చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ రాష్ట్ర కార్యదర్శిగా నన్ను నియమించిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ బాబు, గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్‌కి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అనంతరం పలువురు అభినందనలు తెలిపారు.

సుధాకరరావుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

పొదలకూరు,ఏప్రిల్ 15, ప్రభాతవార్త : పొదలకూరు మండలంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల బి.చెర్లోపల్లిలో ఉపాధ్యాయు డిగా పనిచేస్తున్న ఎం. సుధాకర రావు, ఎం.వి. రావు ఫౌండేషన్, విద్యానగర్ వారి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురసా ్కరం అందుకున్నారు. తను పనిచేసిన పాఠశాలలో అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడ్డారు. వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేశారు. విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యేలా బోధన చేయుటకు బోధన అభ్యాసన సామాగ్రి ద్వారా, ఆట, పాటల ద్వారా, కృత్యాల ద్వారా ప్రాజెక్ట్ లద్వారా, క్విజ్ ల ద్వారా, క్షేత్ర పర్యటనల ద్వారా బోధన చేశారు.వినూతన బోధన పద్ధతులలో భాగంగా కంప్యూటర్, గూగుల్, యూట్యూబ్, గూగుల్ ట్రాన్స్‌లేటర్, డిక్షనరీ యాప్‌లను ఉపయోగించి బోధన చేశారు. ప్రతిరోజు బడికి రాని పిల్లలను వాళ్ళ ఇంటికి వెళ్లి బడికి తీసుకొని వస్తారు. వీరి సేవలను గుర్తించి ఎం.వి.రావు ఫౌండేషన్ చైర్మన్ ఎం. లీలా మోహన్ కృష్ణ, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం 2026కు ఎంపిక చేసి, ఏప్రిల్ 15వ తేదీ కోట మండలం విద్యానగర్ లో జరిగిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ పురస్కారాలు కార్యక్రమంలో ఎం.వి. రావు ఫౌండేషన్ చైర్మన్ ఎం. లీలా మోహన్ కృష్ణ దంపతులు చేతులు మీదగా సన్మానం చేసి పురస్కారం ఇచ్చారు. ఈ పురస్కారం తీసుకున్న ఉపా ధ్యాయుడు సుధాకర రావును గ్రామస్తులు, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

తప్పిపోయిన పిల్లలను తల్లిదరికి చేర్చిన పోలీసులు

అనుమసముద్రంపేట, ఏప్రిల్15,ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఏఎస్‌పేట దర్గాకు హైదరాబాద్ పహాడి షరీఫ్‌కు చెందిన షాహిన్ ఫాతిమా తన నలుగురు కుమారులతో ఆరోగ్య నిమిత్తం వచ్చింది. బుధవారం ఉదయం షాహిన్ ఫాతిమా దర్గాలో ప్రార్థనలు చేసుకునే సమయంలో ఆమె ఇద్దరు కుమారులు ఆడుకంఉటూ దారి తప్పి జమ్మవరం గ్రామ పొలాల్లోకి వెళ్లారు. చిన్నారులను గమనించిన జమ్మవరం గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన స్టేషన్ ఇన్‌చార్జ్ , ఎఎస్ఐ సద్దా భాస్కర్‌రెడ్డి, కానిస్టేబుల్ షబ్బీర్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని ఇద్దరు చిన్నారులను స్టేషన్‌కు తీసుకువచ్చి వారి తల్లి వివరాలను సేకరించి తప్పిపోయిన ఇద్దరు చినానరులను తల్లిదరికి చేర్చారు. తన బాధలు ఆదేవుడి సన్నిధిలో చెపుకుంటూ పడి ఉండగా తప్పిపోయిన తన పిల్లలను ఆ హజరత్‌స్వామివారు పోలీసుల రూపంలో వెళ్ళి తన బిడ్డలను క్షేమంగా తనవద్దకు చేర్చారంటూ ఆతల్లి పోలీసులకు నమస్కరిస్తూ కృతజ్ఞతలు తెలిపింది. ఎన్నో బాధలతో దర్గాకు వచ్చే యాత్రికులపట్ల 'పేట' పోలీసుల శ్రద్ధ అభినందనీయమంటూ ఆమెతోపాటు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన పలువురు భక్తులు స్థానిక పోలీసులను అభినందించారు.

ఆత్మకూరు నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పర్యటన నేడే

ఆత్మకూరు ఏప్రిల్15,ప్రభాతవార్త: ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి గురువారం ఉదయం 10గంటలకు మర్రిపాడు మండలం తిక్కవరం గ్రామంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు చంద్రా నారాయణస్వామి, గంగినేని విజయ్‌కుమార్‌లను పరామర్శిస్తారని, ఉదయం 11గంటలకు మర్రిపాడు మండలం ఉమ్మాయపల్లిలో ఇటీవల హఠాన్మరణంపొంది అవయవదానం చేసిన సుధాకర్ కుటుంబసభ్యులను పరామర్శిస్తారని, మధ్యాహ్నం 12గంటలకు ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లిలో పట్టణ వైసిపి ఉపాధ్యక్షుడు ఆంద్రా సుబ్బారెడ్డి సోదరుడు ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పరావ ర్శిస్తారని మధ్యాహ్నం 1గంటలకు ఆత్మకూరు మున్సిపాల్టీ 10వ వార్డులో వైఎస్ఆర్‌సిపి టీచర్స్ యూనియన్ నాయకుడు తుమ్మల గంగాధర్‌రెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారన్నారు.సాయంత్రం 4గంటలకు ఆత్మకూరు మున్సిపాల్టీలోని 6వ వార్డులో వైఎస్ఆర్‌సిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి మాతృమూర్తి నోటి విజయజ్యోతి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటారని, 4.30గంటలకు ఆత్మకూరు మున్సిపాల్టీ పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు మీరామొహిద్దీన్ పరామర్శిస్తారని మేకపాటి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

జనగణన సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

కోట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న జనగణన సర్వే పారదర్శకంగా నిర్వహించాలని తహశీల్దార్ కె.జయజయరావు కోరారు. కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో బుధవారం రెండో బ్యాచ్‌కి జనగణన ఎన్యుమరేటర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతుల్లో 16 మంది పాల్గొన్నారు. జనగణనపై విధివిధానాలను వివరించారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

కోట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : అనుకోకుండా మంటలు వ్యాపిస్తే ఎలా నివారించాలనే అంశంపై బుధవారం కోట ఆర్టీసీ బస్టాండులో అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసులు ప్రయాణికులకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ప్రయాణికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసులు మాటా డుతూ బస్సుల్లో మంటలు ఏర్పడినప్పుడు, బస్టాండులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన, ఇళ్లలో గ్యాస్ లీకై మంటలు ఏర్పడినప్పుడు ఎలా అరికట్టాలనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సునీల్‌కుమార్‌కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవిపై హర్షం

కోట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీలో ప్రధాన కార్యదర్శిగా గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్‌ను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రకటించడంపై నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకుంటున్నారు. ఆ మేరకు కోటలోని జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ హర్షం వ్యక్తం చేశారు. ఇక నుంచి ఎమ్మెల్యే సునీల్‌కుమార్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌తో నిరంతరం అందుబాటులో ఉంటారని, ఈ క్రమంలో నియోజకవర్గం అభివృద్ధికి మరింత నిధులు మంజూర య్యేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. దీంతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పాశిం సునీల్‌కుమార్ తొలి నుంచి పార్టీలో కష్టపడి అంచలంచెలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయిలో పదవి పొందడం ఎంతో సంతో షంగా ఉందని చెప్పారు.అదే క్రమంలో నెల్లూరుపల్లి కొత్తపాలెం సొసైటి చైర్మెన్, ఉచ్చూరు రవీంద్ర నాద్‌రెడ్డి, ముత్యాలమ్మ ఆలయ కమిఇ చైర్మెన్ చిల్లకూరు ధశరాధరామిరెడ్డి, నెల్లూరు మోహన్‌రెడ్డి కోకర్ల ముధుయాదవ్‌లు ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు చెంగల్‌రావు కూడా మరో ప్రకనటలో తమ హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి అభినందనలు

కొడవలూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అతి తక్కువ కాలంలోనే అత్యున్నత స్థాయికి ఎదిగి తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరోలో స్థానం సంపాదించుకోవడం పట్ల కొడవలూరు మండల పార్టీ అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం ఆమె నిరంతరం చేస్తున్న సేవలకు గుర్తింపుగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈ గౌరవాన్ని అందజేయడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నెల్లూరులోని మాగుంట లేఔట్‌లో ఉన్న ఎమ్మెల్యే నివాసంలో నాపా వెంకటేశ్వర్లు నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆమెను అభినందించారు. ఇలాంటి బాధ్యతలు భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలకు దోహదం చేస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యల్లయపాలెం సొసైటీ చైర్మన్ ఏకుల వంశీధర్ రెడ్డి, కరకట మల్లికార్జున్, బొల్లా సతీష్ నాయుడు, ఇంజం బానునాయుడు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

యాప్‌లో నమోదు చేయాల

గంగవరం (కోవూరు,) ఏప్రిల్ 15 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం రెండవ విడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి ఎన్యుమరేటర్ వారికి కేటాయించిన ఇళ్లకు వెళ్లి 33 ప్రశ్నలతో కూడిన విషయాలపై సంబంధిత కుటుంబ యజమానులతో మాట్లాడి వాటిని పూర్తిగా యాప్‌లో నమోదు చేయాలన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమాన్ని సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏఎస్‌వో రామ్మోహన్, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ బషీర్‌లు పలు సూచనలు చేశారు.

ఎన్‌సీపీ పరిశీలించాకే రుణాలు మంజూరు

కోవూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఏసీఎల్‌పీ శిక్షణా కార్యక్రమాన్ని వివిధ భ్యాంకుల మేనేజర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వీవోఏలు, ఈ నారీలు పొదుపు గ్రూపులకు రుణాలు మంజూరు చేసే విషయంలో ఎంసీపీ పరిశీలించాకే రుణాల కొరకు ఎంపిక చేయాలన్నారు. అదేవిధంగా బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను స్వయం ఉపాధి రంగాలపై పెట్టి వారి వారి ఆర్థికాభివృద్ధి ఘననీయంగా మెరుగు పడేలా సహకరించాలన్నారు. ముఖ్యంగా ఏ గ్రూపు కూడా ఓడీ గ్రూపులు కాకుండా వీవోఏలు, ఈనారీలు తగు చొరవ తీసుకోవాలన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు ఒక ప్రణాళికను రూపొందించి దానిని ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏపీఎం సుబ్బరాజు, సీసీలు రాజశేఖర్, మురళి, రాము, శోభలు పలు సూచనలు చేశారు. ఈ సమీక్షలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్‌ల అధికారులు పాల్గొన్నారు.

జంక్ ఫుడ్స్‌పై పిల్లల్లో అవగాహన పెంచాలి

కోవూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : కోవూరులోని పెళ్లకూరు కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ తదితర అంశాలపై గర్భవతులకు, బాలింతలకు , తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోవూరు ప్రాజెక్టు సీడీపీవో టి. శారద మాట్లాడుతూ గర్భవతి అయినప్పటి నుంచి ప్రసవించే వరకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గర్భవతులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారంతో పాటు గ్రామాల్లో లభించే ఆకుకూ రలు కూడా క్రమం తప్పకుండా తీసుకోవా లన్నారు. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రంకు వచ్చే చిన్నారులకు జంక్ ఫుడ్స్‌ను అందించరాదన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న టీవీల ద్వారా చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించాలన్నారు. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాలను తల్లులు సందర్శించి వారి బిడ్డలను కేంద్రంలో చేర్పించేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా, తల్లులు ఉన్నారు.

ఉత్తమ ఫలితాల దిశగా టీఎన్‌సీ ప్రభుత్వ కళాశాల

కోవూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : కోవూరులోని ప్రభుత్వ టీఎన్‌సీ జూనియర్ కళాశాల బుధవారం ప్రకటించిన ఇంటర్ పరీక్షల ఫలితాల్లో మొత్తం 346 మంది విద్యార్థులకు గానూ 317 మంది ఉత్తీర్ణత సాధించి 92 శాతం ఫలితాలతో జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ సికింధర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం కళాశాల కార్యాలయంలో ఇంటర్ విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం ఇంటర్‌లో 201 మంది విద్యార్థులకు గానూ 190 మంది ఉత్తీర్ణులై 94 శాతం ఫలితాలు సాధించి జిల్లాలో ముందు వరుసలో ఉందన్నారు. తమ కళాశాలకు సంబంధించి ఎంపీసీలో వెంకటేష్ అనే విద్యార్థి 1000 మార్కులకు గానూ 971 మార్కులు సాధించారన్నారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరం ఇంటర్‌లో బైపీసీలో గాయత్రి అనే విద్యార్థిని 455 మార్కులకు గానూ 436 మార్కులు సాధించారన్నారు. ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గానూ గీతిక అనే విద్యార్థి 417 మార్కులు సాధించిందన్నారు. గత 5 సంవత్సరాల నుంచి తమ కళాశాల ఇంటర్ ఫలితాల్లో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధిచంఇదన్నారు. ఇందుకు కారణం అనుభవజ్ఞులైన అధ్యాపకులు, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన వలన సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.

ఆత్మకు పుట్టుట.. గిట్టుట ఉండవు

లేగుంటపాడు(కోవూరు,)ఏప్రిల్ 15 ప్రభాతవార్త : కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని శ్రీకృష్ణ అఖండానంద రమణాశ్రమంలో బుధవారం భగవాన్ శ్రీ రమణ మహర్షుల వారి 76వ ఆరాధన మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి విశాలానంద స్వామి మాట్లాడుతూ ఆత్మకు పుట్టుట.. గిట్టుట ఉండవన్నారు. నేను నాది నాకు అనే పదాలను విడిచిపెట్టిన వారి జీవితం సుఖమయంగా ఉంటుందన్నారు. ఎంతో నిరాడంబర జీవితానికి అలవాటు పడిన వ్యక్తి కేవలం పుణ్యపురుషుల సంపర్కం వలన మోక్షం కలుగుతుందన్నారు. పశుపక్షాదులు సైతం సృష్టిలో గల అన్ని వస్తువులను సమాన భావంతో చూపిన పుణ్యపురుషులు అరుణాచలాన్ని స్మరించినంతనే మోక్షం కలుగుతుందని మహనీయుల వాక్యాల వలన తెలుస్తుందన్నారు. రమణమహర్షి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అటువంటి మహనీయుని ఆరాధనా మహోత్సవాలను ఘనంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని రిటైర్డ్ అధ్యాపకులు వెంకటేశ్వరరావు తెలిపారు. అంతకుముందు ఆలయంలో రుద్రాభిషేకం , భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి టి. లక్ష్మీనారాయణరావు, ఇస్కాన్‌కు సంబంధించి జయకృష్ణ ప్రభు, పురుషోత్తమ తీర్థ స్వామీజీ, సత్యానంద ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావులు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇనమడుగు హోమియో వైద్యులు డాక్టర్ కరుణాకర్ ఆశ్రమ ప్రాంగణంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న వక్తలను ఘనంగా సన్మానించారు.

ఎన్ఎంఎంఎస్‌లో ప్రతిభ కనబరిచిన పీఆర్ఎస్ పాఠశాల విద్యార్థులు

కోవూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం అందించే స్కాలర్‌షిప్ పథకంలో భాగంగా నిర్వహించే ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు సంబంధించిన 7 మంది విద్యార్థినులు ఉపకార వేతనాలకు ఎంపికై తమ పాఠశాల పేరు ప్రతిష్టతలను మరింత ఇనుమడింపజేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె మాట్లాడుతూ తమ పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి కోవూరు నియోజకవర్గంలో అత్యధికంగా 7 ఉపకార వేతనాలను సాధించి తమ పాఠశాల పేరు ప్రతిష్టతలను పెంచారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చైత్ర, తేజస్విని, సర్వజ్ఞ, లాస్య, సిరి, ప్రణతి, ప్రవల్లికలను ప్రత్యేకంగా అభినందించారు.

స్వయం గణన చేసుకోవచ్చు

కోవూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : ారత ప్రభుత్వం ఆదేశాల మేరకు జనగణన 2027 కార్యక్రమాన్ని దేశమంతటా మొదలైందని, ఈ జనగణన సంబంధించి ఇంటిలోని వారు సొంతంగా వారి యొక్క వివరాలను నమోదు చేసుకునే అవకాశం మొట్టమొదటి సారిగా ప్రభుత్వం కల్పించిందని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య తెలిపారు. ఏప్రిల్ 16 నుంచి 30 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలను నమోదు చేసి దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలన్నారు. మే 1వ తేది నుంచి ఎన్యుమరేటర్లు మీ ఇంటి వద్దకే వచ్చి మీ యొక్క వివరాలను యాప్ ద్వారా నమోదు చేస్తారన్నారు. ఆ సమయంలో ప్రతి ఒక్కరూ ఎన్యుమరేటర్లకు సహకరించి మీ యొక్క పూర్తి వివరాలను అందజేయాలన్నారు.

శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహోత్మవాలు విజయవంతం చేయండి

- సామాన్య భక్తులకు పెద్ద పీట వేయండి: ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

బుచ్చి ఏప్రిల్ 15 ప్రభాతవార్త ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జొన్నవాడ శ్రీమల్లికార్జు నస్వామి,కామాక్షితాయి బ్రహోత్మవాలు మేనెలలో జరగనున్న నేపద్యంలో ట్రస్టు బోర్డు చైర్మన్,కమీటి సభ్యులు, అధికారులు సమన్వయంతో పనిచేసి విజయ వంతం చేయాలని ఆమె సూచించారు. బ్రహ్మోత్స వాలకు సంబందించి జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతు బ్రహ్మోత్స వాలలో విఐపిల కన్నా సామా న్య భక్తులకు పెద్ద పీట వేయాలని సూచించారు. అలయ పరిస రాలను పరిశుభ్రంగా ఉంచాలని,స్నానాలల ఘాట్,పార్కింగ్ ఏరియాలలో అదనపు సిసి కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలని అన్నారు. రెవిన్యూ,పోలీస్‌శాఖ, దేవాదాయశాఖ ,పంచాయితీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. వాహనాల రద్దీ పెరగకుండా ఆలయానికి దూరంగా విశాలమైన పార్కింగ్ ప్రదేశాలను కేటాయించాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అధికారులను ఆదేశించారు. సిసి కెమోరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రమాదాలు జరగకుండా చూడాలని, వైద్యసిబ్బంది పూర్తి స్దాయిలో అందుబాటులో వుంచాలని అన్నారు. అనంతరం నెల్లూరు ఆర్డీఒ అనూషా అధికారులకు పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి శ్రీమల్లికార్జు నస్వామి,కామాక్షితాయిని దర్శించుకోగా అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యే కంగా ఆమె గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమీటి చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి ,పాలక మండలి సభ్యులు నక్కల శివరామకృష్ణా, తిరువాయిపాటి నందకుమార్ పెనత్తూరు సుమలత, జొన్నలగడ్డ వరలక్ష్మీ, కీలుకుప్ప శ్రీనివాసులు, ముంగరసు ధాకర్, సూరాయపాళెం ప్రత్యూషా, ప్రధానార్చకులు గంగా ప్రసాద్, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

కృష్ణపట్నం పోర్ట్‌ను సందర్శించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

ముత్తుకూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా అదాని కృష్ణపట్నం పోర్ట్‌ను బుధవారం పెటు బడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలతో, సీఈ రాఘవరావు, పోర్టు ప్రతినిధులతో కలిసి షిప్‌లో ప్రయాణించారు.పోర్టు మొత్తం పర్యవేక్షించడంతో పాటు పోర్టుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.కృష్ణపట్నం పోర్టు కార్యకలాపాల విస్తరణ, కంటైన ర్ టెర్మినల్ పున రుద్ధరణ, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై మంత్రి చర్చించారు. ఎగుమతి, దిగుమతి సామర్థం పెంచే విధంగా పోర్టు విస్తరణ పనులు చేపట్టాలని మంత్రి సూచించారు.పోర్టు కార్యకలాపాలు పెరగడం ద్వారాయువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. పోర్ట్ సీఈఓ జగదీష్ పటేల్, పలువురు కూటమి నేతలు, పోర్ట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా తడికపల్లి సుధా

నెల్లూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా తడిక పల్లి సుధాను నియమించారు. ఈ మే రకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఒక ప్రకటన విడుదల చేసింది. గతంలో ఆమె బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్‌గా పనిచేశా రు.నెల్లూరు రూరల్ నుంచి క్రియాశీలకంగా రాజకీయా ల్లో పని చేస్తున్నడంతో ఈ మేరకు రాష్ట్ర కమిటీలు ఆమెకు చోటు కల్పించారు.

వైయస్ జగన్ ను కలిసిన రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు కార్పొరేటర్ మొయిళ్ల గౌరి సురేష్‌రెడ్డి

బిట్రగుంట ఏప్రిల్ 15 ప్రభాతవార్త కావలి నియోజకవర్గం లోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు బుధవారం విచ్చేసి నవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి జగనన్న ఆశీస్సు లు అందుకున్న రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు,కార్పొరేటర్ మొయిళ్ల గౌరి సురేష్‌రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి మరింత కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు

జగనన్నే మనకు గుండె ధైర్యం కాకాణి

బిట్రగుంట ఏప్రిల్ 15 ప్రభాతవార్త కావలి నియోజకవర్గం జువ్వల దిన్నెలో మాజీ ముఖ్య మంత్రి , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి , శాసన మండలిసభ్యులు, మాజీ మంత్రులు,మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితలతో కలిసి ఘన స్వాగతం పలికిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు"డా" కాకాణిగోవర్ధన్‌రెడ్డి కాకాణి పూజితను చూడగానే ఆప్యాయంగా పలకరించి న జగన్మోహన్ రెడ్డి జగన్మోహన్ రెడ్డితో కలిసి జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పరిశీలించి, కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు చేసిన కుట్రలను వివరించిన కాకాణి మత్స్యకారుల తో ముఖాముఖి కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సభ లో పాల్గొని మాట్లాడిన కాకాణి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను కూటమి ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఈ ప్రాంత మత్స్యకారుల దశాబ్దాల కలను నిజం చేస్తూ, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జువ్వల దిన్నె ఫిషింగ్ హార్బర్‌ను నిర్మించారు.రాష్ట్రంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు మాటలు చెప్పి వదిలేసినా, మత్స్యకారుల కష్టాలను గుర్తించి జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను సాకారం చేసింది ఒక్క జగనన్నే జువ్వల దిన్నె ఫిషింగ్ హార్బర్ మత్స్యకారుల ఆస్తి, హక్కు దాదాపు పనులు పూర్తయి, వినియోగంలోకి రావాల్సి న హార్బర్‌ను కూటమి ప్రభుత్వం సాగర్ డిఫెన్స్ అనే ప్రైవేట్ కంపెనీకి దారాదత్తం చేయ డంమత్స్యకారుల పొట్ట కొట్టడమే మత్స్యకారులకు భరోసా ఇవ్వడానికే జగనన్న స్వయంగా జువ్వల దిన్నెకు రావడం జరిగింది జగనన్న గుండె ధైర్యమే మనకు వారసత్వంగా వచ్చింది , ఆ ధైర్యంతోనే ముందడుగు సాగుతాం కూటమి ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినా,పోలీస్ లు రానివ్వకుండా అడ్డంకులు సృష్టించినా భయపడకుండా వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఎర్రటి ఎండను కూడా లెక్కచేయకుండా తరలివచ్చిన వేలాది మంది మత్స్యకారులకు, ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగ మలిశెట్టి

కావలి,ఏప్రిల్ 15 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగ కావలి పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు వ్యవ సాయ మార్కెటింగ్ కమిటి మాజి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు నియమి తులయ్యారు.ఈమేరకు పార్టి అదిష్టానం అదికారిక ఉత్తర్వులు జారిచేసింది.మలిశెట్టి వెంకటేశ్వర్లు గతంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిగ సమర్దవంతంగ భాద్యతలు నిర్వహించి అందరి ప్రశంశలు పొందారు.పార్టీ క్రమ శిక్షణ కలిగిన నాయకుడిగ సేవాబావం వున్న వ్యక్తిగ ఆయనకు మంచి పేరుంది.పార్టి అప్పగించిన ప్రతి భాద్యతను చిత్తశుద్దితో నిర్వహించడమే కా కుండ క్షేత్రస్థాయిలో పార్టి బలోపేతానికి ఆయనచేసిన కృషిని గుర్తించిన అదిష్టానం ఈకీలక పదవిని కట్టబెట్టింది.మలిశెట్టి నియామకం పట్ల పట్టణంలోని రాజకీయ ప్రముఖులు,టిడిపి శ్రేణులు, అబి.మానులు హర్షం వ్యక్తంచేస్తు పెద్దఎత్తున శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంచుకొని అనందం వ్యక్తంచేశారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన ఓవెల్ విద్యార్థులు

నెల్లూరు,ఏప్రిల్ 15, ప్రభాతవార్త-విద్య రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షా ఫలి తాల్లో నగరంలోని స్థానిక ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయిలో ప్రథ మ ర్యాంకులు కైవశం చేసుకుని సత్తాచాటారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో కే.అక్షిత467 మా ర్కులు, ఎస్.నారాయణ్466, బి.వెంకటతేజశ్విని 466, బి.చరిష్‌రెడ్డి 465, మార్కులు సాధించి ప్రతిభ కనపరచారు. బైపిసి విభాగంలో జి.నవ్య 449 మార్కులు, టి.నిత్యప్రణీత్‌రాజ్ 446, అఫ్రిన్445 మార్కు లు సాధించారు. ఎంఈసి విభాగంలో కే.అక్షయలక్ష్మీ490, ఎం.డొలిక మధులిక478, ఎస్‌కే.నసీర్‌బాషా 477, మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. అలాగే సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 989,ఎస్.మినాలి 982, ఆర్.ఆశ్రీత లలిత981, వి.లక్ష్మీ పంహిత 974 , బైపిసి విభాగంలో ఇ.సా.యి ఊజ 970, టి.యశ్వంత్959 మార్కులు సాధించారు.ఈ సందర్భంగా నగరంలో ని స్థానిక మాగుంట లేఅ వుట్‌లోని ఓవెల్ జూనియర్ కళాశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన కా ర్యక్రమాన్ని నిర్వహించారు. ఓవెల్ విద్యాసంస్థల చైర్మన్ రంగిశెట్టి వేణు, విద్యార్థులకు పుష్పగుచ్చాలు అం దించి అభినందించారు. మాట్లాడుతు రాష్ట్రస్దాయిలో అసాధారణ ఫలితాలను సాధించేదుకు కృషిచేసిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యాసంస్థల సిఈఓ రంగిశెట్టి ప్రమీల, జిఎం. మహదేవయ్య, ఈడి.బాలు, ఎజిఎం అఖిల్, సిబ్బంది సుధీర్, రాము, పెద్దన్న, ప్రిన్సిపాల్స్, అద్యాపకులు , అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కూడు గూడు గుడ్డ కల్పించడమే టీడీపీ విధానం

కోవూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే ఎన్టీఆర్ సిద్దాంతమే తెలుగుదేశం పార్టీకి పునాది అని ఆ మహనీయుని ఆశయ సాధనలో భాగంగానే పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్‌లను పున: ప్రారంభించడం జరిగిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు అన్న ఎన్టీఆర్ ఇచ్చిన కూడు, గూడు గుడ్డ నినాదమే నేడు పేద ప్రజల కోసం అన్నా క్యాంటీన్‌లను ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు స్ఫూర్తినిచ్చిందన్నారు. గత ప్రభుత్వం కక్ష పూరితంగా అన్నా క్యాంటీన్‌లను మూసివేసి పేదల కడుపు కొట్టిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వీటిని పునరుద్దరించి రోజుకు సుమారు 2లక్షల మందికి పైగా ఆకలి తీరుస్తుందన్నారు. కోవూరులో అన్నా క్యాంటీన్ లేదని గతంలో తాను చాలా బాధ పడ్డానన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి లోకేష్‌ల సహ కారం తో అన్నా క్యాంటీన్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కోవూరు నియోజకవర్గంకు మండల కేంద్రం అయిన కోవూరుకు గ్రామాల నుంచి వచ్చే పేదలకు రూ. 5 లకే నాణ్యమైన భోజనం అందించడం ప్రభుత్వం యొక్క నిబద్దతకు నిదర్శనమన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సేవలో ముందుంటానని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీలో అత్యున్నత నిర్ణయా త్మక కమిటీ అయిన పొలిట్ బ్యూరో సభ్యురాలిగా తనకు అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు న్నానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయ కుండా పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆమె అన్నా క్యాంటీన్‌లో భోజనానికి వచ్చిన వారికి స్వయంగా వడ్డించి వారితో కలిసి భోజనం చేసి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలోబుచ్చి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సుప్రజ, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, నేతలు సీహెచ్ పెంచలయ్య మాజీ సర్పంచ్ అమ రావతి, శ్రీనివాసులు, సుబ్బానాయుడు, అజొన్నవాడ దేవస్థాన చైర్మన్ అశోక్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నేతలు వై. వెంకటరమణమ్మ, వెంకటేశ్వర్లు, జహంగీర్,,సాయిరెడ్డి, సాయి జయంత్‌రెడ్డి, మదన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, విన్నకోట రాధాకృష్ణ, ఫిరోజ్ ఖాన్, అశోక్‌కుమార్, మధుసూదన్‌రావు, జెట్టి మదన్‌రెడు లక్ష్మీనరసారెడ్డి,చింతలపూడి పెంచలయ్య, శ్రీనివాసులు నాయుడు, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌కుమార్ రెడ్డి, ఆదాల శివారెడ్డి, సుబ్బానాయుడు, బాల రవి, కూటమి నేతలు శ్రీనివాసులురెడ్డి, సుబ్బారావు,, తదితరులు ఉన్నారు.

ఊటుకూరు, పొన్నపూడి , పట్టపాలెం బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి మంత్రిని కోరిన ఎమ్మెల్యే

కోవూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఊటుకూరు, పొన్నపూడి , పట్టపాలెం బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. బుధవారం వీపీఆర్ నివాసానికి వచ్చిన మంత్రికి ఈ వంతెన దుస్థితిని పూర్తిస్థాయిలో వివరించారు. బకింగ్ హామ్ కెనాల్‌పై 8వ కిలోమీటర్ వద్ద శిథిలావస్థకు చేరిన పాత వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మించాలని మంత్రికి తెలిపారు. ఈ రహదారి తీరప్రాంత మత్స్యకార రవాణాకు స్థానిక గ్రామస్తుల నిత్యావసరాలు తెచ్చుకునేందుకు వెన్నుముక వంటిదన్నారు. నిత్యం వేలాది మంది ప్రయాణించే ఈ మార్గంలో వంతెన పరిస్థితి దారుణంగా ఉండడంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి న దుస్థితి ఏర్పడిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో స్థానిక ప్రజల ప్రాణ రక్షణ, రవాణా సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని 6.50 కోట్ల వ్యయంతో నూతన వంతెన నిర్మించాలని కోరారు. అదేవిధంగా ఊటుకూరు, పొన్నపూడి , పట్టపాలెం బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి ఆర్‌అండ్‌బీ చీఫ్ ఇంజనీరు నుంచి సమగ్ర నివేదికను తెప్పించుకుని తక్షణమే పరిపాలన అనుమతిని మంజూరు చేయాలని మంత్రిని కోరారు.

ఇంటర్ ఫలితాలలో ప్రదమ స్థానంలో నిలిచిన శ్రీచైతన్య

కావలి,ఏప్రేల్15,ప్రభాతవార్త:ఇంటర్ ఫలితాలలో కావలి శ్రీచైతన్య జూనియర్ కళాశాల పట్టణంలో జూని యర్,సీనియర్ విభాగాలలో పట్టణంలో ప్రదమ స్థానంలో నిలిచింది.జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఎన్ భాగ్య లక్ష్మి,466 మార్కులు,ఎన్ భారతి 465 మార్కులు,కె పావని 465 మార్కులు,ఇ శిరీష465 మార్కులు,డివి శివభావన 464,ఎ విన య్‌కుమార్ 463,సాయివీక్షిత్ 463,ఎం శ్రీచరణ్ 463 బైపిసి విభాగంలో కె సాయికార్తీక 444,జివి సాయి మోక్షిత 443,యు నిఖిత 435,వై విలాషిణి 433,జ్వలిత,పి శిరిసహస్ర 431 మార్కులు సాదించారు.ఎంఇసి విభాగంలో పి లక్ష్మిమహతి 462,సిఇసి విభాగంలో సిహెచ్ లతిక 448,పి చందనప్రియ 424,డివి షిరీష 423 మార్కులు సాదించారు.సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఎం దివ్యవాణి 990,ఆర్ లక్ష్మిసుహిత 990,టి భార్గవరామిరెడ్డి 986,ఎస్‌డి సాజిద 985 మార్కులు సాదించారు.బైపిసి విభాగంలో జి దనుష్క 987,ఎం నిహిత 971,సిఇసి విభాగంలో ఆర్ హారిక 957,ఎం రోహితసంధ్యన 956 మార్కులు సాదించి పట్టణంలో ప్రదమ,ద్వితీయ,తృతీయ స్థానాలలో నిలిచారు.ఈసందర్బంగ కళాశాలలో బుదవారం ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులకు యాజమాన్యం పుష్పగుచ్చాలతో అభినందించారు.అత్యుత్తమ భోదనను అందించిన అద్యాపక బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో విద్యార్థుల తల్లి,దండ్రులు కళాశాల కన్వీనర్ ఎన్ మదుసూదన్‌రావు,కరస్పాండెంట్ ఎన్‌వెంకయ్య డైరెక్టర్లు పివిఎస్ ప్రసాద్,ఎంకొండయ్య,ఎన్ సత్యప్రసాద్,విమల్లి కార్జున రావు, ప్రిన్సిపాల్ టివి లుకోధర్‌లు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో ప్రబంజనం సృష్టించిన శ్రీవశిష్ట

కావలి,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:జూనియర్,సీనియర్ ఇంటర్ ఫలితాలలో కావలి శ్రీవశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రబంజనం సృష్టించి అందరి ప్రశంశలు పొందారు.సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఐవి రేవంత్‌గోపాలకృష్ణ 990 మార్కులు సాధించి టౌన్ ఫష్టుగ నిలిచారు.జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగం లో పి శ్రీజ 465 మార్కులు సాదించి టౌన్ సెకండ్‌గ నిలిచింది.సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో బి గణేశ్వరి 988 మార్కులు సాదించి టౌన్ ఫష్ట్‌గ నిలిచింది.జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో సురెల్లి డానియల్ 448 మార్కులు సాదించి టౌన్ సెకండ్‌గ నిలిచింది.సీనియర్ ఇంటర్ సిఇసి విభాగంలో కె శ్రీవాణి 971 మార్కు సాదించి టౌన్ ఫష్ట్‌గ నిలించింది.ఈసందర్బంగ కళాశాల కరస్పాండెంట్ కోట సురేందర్‌రెడ్డి బుదవారం విద్యార్థులను అభినందించి మాట్లాడారు.గత ఐదు సంవత్సరాలుగ వరుసగ టౌన్ ఫష్ట్ సాదిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీవశిష్ట జూనియర్ కళాశాలని తెలిపారు.ఇంతటి ఘన విజయానికి కారకులై న అద్యాపకులను,విద్యార్థుల తల్లి,దండ్రులను అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో రావూస్ విద్యార్థుల విజయభేరి

నెల్లూరు,ఏప్రిల్ 15, ప్రభాతవార్త-విద్య రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో నగరంలోని స్థానిక రావూస్ జూనియర్ కళాశాల విద్యా ర్థులు అన్నీ విభాగల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకులు కైవశం చేసుకుని విజయభేరి మోగించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో పి.సిద్దిక్ 470 మార్కులకు గానూ 466 మార్కులతో ప్రథమస్థానం కైవశం చేసుకోగా పి.సౌమ్య 462, కే.తన్మయి461, కే.కృప461, ఎస్‌కే. రహమతున్నీసా 461, ఎల్.విజయలక్ష్మీ,ఎన్.హేమలత, ఎన్.నాగలక్ష్మీశ్రీ, జి.ఏంజల్,ఎం.జయశ్రీలు 460 మార్కులు సాధించారు. అలాగే 30మందికి పైగా విద్యార్థులు 450కి పైగా మార్కులు సాధించారు. బైపిసి విభాగంమలో కే.దివ్య449, డి.హారిక 445, ఎం.పూజ444, సాధించగా 5మంది విద్యార్థులు 440కంటే అధిక మార్కులు సాధించారు. ఎంఈసి విభాగంలో పి.మునిమోక్షితశ్యామ్ 493 మార్కులు,జి.రక్షిత492, కే.శంకర్‌నందా 489, పి.లక్ష్మీప్రియ 485, నవదీప్485, ఎల్.రిటయ్‌జైన్485, మార్కులు సాధించారు. సి ఈసి విభాగంలో ఎస్.పవన్472, యూ.జ్ఞానేశ్వరి472, జి.శరత్‌చంద్ర471, మార్కులలతోపాటూ 15మంది విద్యార్థులు 470 కంటే అధిక మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం పలితాల్లో 35మంది విద్యార్థులు 980కంటే అధిక మార్కులు సాధించారు.ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. రావూస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై.కోటేశ్వరరావు, డైరెక్టర్. వై.శివసంకేత్, సిఈఓ శివారెడ్డిలు విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. రాష్ట్రస్దాయి లో ప్రథమ ర్యాంకులు కైవశం చేసుకోవటం పట్ల వారు హర్షం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో డీన్ రామాంజనేయులు, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొలిట్ బ్యూరో సభ్యురాలిగా కోవూరు ఎమ్మెల్యే

కోవూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధిష్టానం బుధవారం ప్రకటించిన జాతీయ రాష్ట్ర కమిటీ నియామకాల్లో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో బాణాసంచా పేల్చి కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. అతి కొద్ది కాలంలోనే మంచి పేరు సంపాదించుకుని పొలిట్ బ్యూరో సభ్యులుగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎంపిక కావడం పట్ల తెలుగుదేశం పార్టీ వర్గాల్లో సంతోషం వ్యక్తం అవుతుంది.

గ్రంథాలయ సెస్సు పై సమీక్ష

- జేసీని కలిసిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ శాంతికుమారి

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త బుధవారం జిల్లా గ్రంధాలయ సంస్థ, సెస్ రివ్యూ మీటింగ్ జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు ఛాంబర్ నందు నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రం ధాలయ సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతికుమారితో పాటు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ కమీషనర్ లు, నెల్లూరు నగర కార్పొరేషన్ డిప్యూటీ కమీషనర్ పాల్గొన్నారు.. . నెల్లూరు నగర కార్పొరేషన్ జిల్లా గ్రంధాలయ సంస్థ కు చెల్లించవలసిన గ్రంధాలయ సెస్ బకాయిలు సుమారు 50 కోట్లకు చేరువ అవుతున్నందున ముందుగా 202526 సంవత్సరమునకు వచ్చిన ఆదాయం రూ. 128 కోట్లనుండి రూపాయికి 0.08పైసలు చొప్పున రూ. పది కోట్లు చెల్లించవలసినదిగాను, పాత బకాయిలను గతంలో వలె నెలకు రూ. 30,00,000 చొప్పున చెల్లించ వలసినదిగా జాయింట్ కలెక్టర్ ఆదేశించుట జరిగినది. తదుపరి కావలి పురపాలక సంఘం సెస్ బకాయిలు రూ. 1,50,00,000లకు చేరినందున ముందుగా రూ. 50,00,000, ప్రతి నెలా రూ. 5,00,000 చొప్పున చెలించవలసినదిగా జాయింట్ కలెక్టర్ ఆదేశించి నారు. అదేవిదంగా గూడూరు పురపాలక సంఘం వారుకూడా ముందుగా రూ. 40,00,009, తదుపరి ప్రతి నెలా 5,00,000 చొప్పున సెస్ బకాయిలు చెల్లించ వలసినదిగా జాయింట్ కలెక్టర్ వారు ఆదేశించినారన్నారు ఆత్మకూరు పురపాలక సంఘం వారు బకాయిపడిన రూ. 66,00,000ల నుండి ముందుగా రూ. 30,00,000, నాయుడుపేట పురపాలక సంఘం వారు బకాయిపడిన రూ.65,41,684ల నుండి ముందుగా 40,00,000లు, వెంకటగిరి మున్సిపాలిటీ బకాయి పడిన సెస్ రూ. 76,41,000 నుండి ముందుగా 35,00,000లు, అదేవిధంగా బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ వారు బకాయి పడిన రూ. 40,33,426ల నుండి ముందుగా రూ. 20,00,000లు, అల్లూరు నగర పంచాయతీ వారు బకాయి పడిన రూ. 7,00,000ల నుండి ముందుగా రూ. 3,50,000 చెల్లించవలసినదిగా జాయింట్ కలెక్టర్ వారు ఆదేశించుట జరిగినదన్నారు. ఈ నాటి జిల్లా గ్రంధాలయసంస్థ సెస్ రివ్యూ కమిటీ సమావేశంకు హాజరుకాని కావలి మునిసిపల్ కమీషనర్, నాయుడుపేట మునిసిపల్ కమీషనర్‌లకు మెమోలు ఇవ్వవలసినదిగా జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కే. కుమార్ రాజాకు జాయింట్ కలెక్టర్ ఆదేశించుట జరిగిందన్నారు. అదే విదంగా వసూలు అయిన గ్రంధాలయ సెస్సు నేరుగా జిల్లా గ్రంధాలయ సంస్థకు జమఅయ్యేలా ప్రభుత్వం వారికి ప్రతిపాదనలు పంపనున్నట్లు ఈ సందర్బంగా జాయింట్ కలెక్టర్ తెలిపారు.

పేదల ఆకలి తీర్చడమే ధ్యేయం : ఎమ్మెల్యే

వింజమూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త పేద ప్రజల ఆకలి తీర్చి, వారికి తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందించాలనే ఆశయంతో వింజమూరులో చిల్డ్రన్ పార్కు ఎదురు వ్యవసాయ కార్యాలయం తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ఘనంగా ప్రారంభమైంది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ ఉదయగిరి మాజీ శాసనసభ్యులు కంబ, జడ్పీ మాజీ చైర్మన్ పొన్ను బోయిన చంచల బాబు యాదవ్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ముఖ్య అతిధులుగా విచ్చేసిన నాయకులకు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు వనిపెంట హైమావతి సొసైటీచైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ ఇతర నేతలు పూలమాలలు శాలువాలతో జిల్లా నాయకులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌ను ప్రారంభించాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అబ్దుల్ అజీజ్ కోరగా పార్టీసీనియర్లతో ప్రారంభిద్దామని అబ్దుల్ అజీజ్ ఎమ్మెల్యేకి సూచించగా వెంటనే ఎమ్మెల్యే స్థానిక తెలుగుదేశం పార్టీసీనియర్ నాయకులు సీఎం ఖాజావలి ప్రారంభించాలని చెప్పడంతో ఖాజావలి క్యాంటీన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు పెద్దల పట్ల అపారమైన గౌరవం ఉందని అందుకే తనకు అవకాశం కల్పించారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే సీనియర్ నాయకులకు, మైనార్టీలకు తెలుగుదేశం పార్టీ ఇచ్చే ప్రాధాన్యతకు నిదర్శనం టీడీపీ సీనియర్ నాయకులు షేక్ సీఎం ఖాజావలి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయించి క్యాంటీన్‌ను ప్రారంభించడమే అన్నారు. ఒక సామాన్య కార్యకర్తకు, సీనియర్ నేతకు దక్కిన ఈ గౌరవం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో నిలిపివేసిన అన్నా క్యాంటీన్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుమమళ్ళీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని తెలిపారు. వింజమూరులో రోజువారీ కూలీలు, పేదలు, బాట సారులకు ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం లభిస్తుందని, ఇది నిరుపేదల పాలిట వరమని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వారు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 269 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి ప్రతి రోజు లక్షలాది మంది పేదల ఆకలి తీర్చడం జరుగుతుందన్నారు. అలాగే ఇప్పటి వరకు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గ్రామీణ ప్రాంతాలకు కూడా ఇలాంటి సేవలను విస్తరించడం ద్వారా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. హరే కృష్ణ అక్షయ పాత్ర ఫౌండేషన్ సంస్థ అన్నా క్యాంటీన్లకు అల్పాహారం, భోజనం సరఫరా చేస్తూ సమాజానికి అమూల్యమైన సేవలను అందిస్తుందని ప్రశంసించారు. వారి సహకారం వలెనే ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనార్టీ సోదరులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అనంతరం అతిధులు స్వయంగా వడ్డించి, ప్రజలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డీఎం అండ్ హెచ్ఓ మాశిలామణి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గురజాల గోపి, టెలికాం బోర్డు డైరక్టర్ తాడికొండ అనూష, కలిగిరి మండల పార్టీ కన్వీనర్ పూసల వెంగప్ప నాయుడు, ప్రధాన కార్యదర్శి కొప్పోలు కొండలరావు, కొండాపురం కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకార్, పోలినేని చంద్రబాబునాయుడు, మాజీ జడ్పీటీసీ సభ్యులు దామా మహేష్, కొండాపురం తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు చిమ్మిలి శ్రీదేవి, ఎస్టీ సెల్ నాయకురాలు నూతలపాటి జయలక్ష్మీ, వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, చల్లా శ్రీనివాసులు, బయన్న, కోదూరు నాగిరెడ్డి, దుద్దిగుంట శ్రీనివాసులురెడ్డి, పాములపాటి సుబ్బరాయుడు, మంచాల శ్రీనివాస నాయుడు, సొసైటీ డైరక్టర్ కోదూరు నాగిరెడ్డి, వరికుంటపాడు మాజీ ఏఎంసీ నాయకులు చంద్ర మధుసూదన్, గురవారెడ్డి, ఇతర మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్ధులు ప్రతిభ

నెల్లూరు,ఏప్రిల్ 15, ప్రభాతవార్త-విద్య రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో నగరంలోని స్థానిక శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో జి.పురందేశ్వరి 467 మార్కులు, జే.మహేద్ర466 మార్కులు, జే.విష్ణువర్దన్.టి.చరిత , ఎన్.చిన్నసాయి బాలజీ, సిహెచ్.మౌనేష్ యాదవ్, ఎల్.కీర్తి, వై.సుప్రియలు 465 మార్కులు సాధించారు. అలాగే బైపిసి విభాగంలో పి.బాలాజీ, ఎం.శాన్వీశ్రీ 451సాధించారు. 10మంది విద్యార్థులు 460 కంటే అధిక మార్కులు సాధించి సత్తా చాటారు. అలాగ సీనియర్ఇంటర్ ఎంపిసి విభాగంలో ఎస్‌బి.సరస్వతి, షేక్ .తాహీర్‌బాషా, వై.సాహితిలు 990 మా ర్కులు, టి.కీర్తన, జి.భవితశ్రీ, జి.గణేష్,షేక్.మోహమ్మద్‌లు 989 మార్కులు , పి.సంజన,ఏ.సుమ, పి. హర్షశేవి,టివి.ఎన్.చైతన్యలు 988 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో షేక్ .అలీ 989 మా ర్కులతో సత్తాచాటారు.ఈ సందర్బంగా స్థానిక కళాశాలలో విద్యార్థులకు అబినందన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. శ్రీచైతన్య జూనియర్ కళాశాలల ఏజిఎం జి.శ్రీరామ్ విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అబి.నందించారు. తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రథమర్యాంకులు సాధించటం గర్వకారణమని కొనియా డారు.ఈ కార్యక్రమంలో అద్యాపకులు , అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన చైర్‌పర్సన్ సుప్రజా

బుచ్చి ఏప్రిల్ 15 ప్రభాతవార్త కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పోలిట్ బ్యూరో సభ్యురాలుగా ఎన్నికైన సందర్బంగా బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మరెన్నె ఉన్నత పదవులు అలంకరిం చాలని ఆమె కాంక్షించారు.